అనుదినం... జనస్వరం
మెదక్-సంగారెడ్డి-సిద్దిపేట
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ప్రత్యేక సంచిక
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ 2015-2023 ANNIVERSARY CELEBRATIONS August 01 to 31
16 పేజీలు
గురువారం 31 ఆగస్టు 2023

ప్రజల పక్షం నవతెలంగాణ



- ఎజెండా సెటింగ్ కథనాలు
- కార్మిక, కర్షక, రైతు, వృత్తిదారుల సమస్యలపై దృష్టి
- విద్యా, వైజ్ఞానిక అంశాలకు ప్రాధాన్యత
- ప్రభుత్వ పథకాల డొల్లతనంపై స్టోరీలు, కథనాలు
- కంపెనీల పొల్యూషన్..కార్మికుల శ్రమ దోపిడి ఎలుగెత్తే ప్రయత్నం
- ప్రజల గుండెల్లో నవతెలంగాణ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజల పక్షం నవతెలంగాణ. ఎజెండా సెటింగ్ న్యూస్ కథనాలు, స్టోరీలతో నిత్యం ప్రజల కోసం వార్తల్ని ప్రచురిస్తోంది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా కార్మిక, కర్షక, రైతాంగ, వృత్తిదారుల, దళిత, గిరిజనులు, యువజనులు, మహిళలు, విద్యార్థులకు సంబంధించిన సమస్యలపై సమగ్ర పరిశీలిన చేసి వార్తలందిస్తోంది. విద్యా వైజ్ఞానిక అంశాలకు ప్రాధాన్యతనిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాల డొల్లతనాన్ని ఎత్తిచూపుతూ అర్హులైన ప్రజల పక్షాన గొంతు వినిపిస్తోంది. పారిశ్రామిక వాడగా విస్తరించిన ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కంపెనీలు వెడజల్లే కాలుష్యం, కార్మికుల శ్రమ దోపిడి గురించి నిత్యం వార్తలు రాస్తోంది. 'బువ్వకు పైసలియ్యరా..! 'క్షౌరవృత్తిపై రిలయన్స్ పంజా' 'బండచాకిరి' 'కల్లాల్లో కల్లోలం' 'సర్కార్ భూములు స్వాహా', 'కౌలుకేది పరిహారం' 'సీఎంఆర్ బియ్యం దందా' 'కార్పొరేట్ దోపిడి' 'కార్యకర్తలకు ఫలహారం' ఇలా రోజూ ప్రజా దృష్టితో నవతెలంగాణ ఉమ్మడి మెదక్ జిల్లాలో చర్చనీయాంశమైన కథనాలు ప్రచురించబడుతున్నాయి. మూడు జిల్లాల్లో ప్రజావాణిలో వచ్చే సమస్యలపై కేంద్రీకరించి ప్రజల నాడి తెలుసుకుని వార్తలిస్తుంది. వ్యవసాయ రంగంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల్ని వార్తాంశాలుగా

12లో...

నవతెలంగాణ


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనుదినం జనస్వరం అనే నినాదం తో ముందుకు సాగుతూ.
పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడుతూ..
ప్రజా సమస్యల ను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్న నవతెలంగాణ 8వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా విలేఖరులకు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి...
విద్యుత్ శాఖ దుబ్బాక సిద్దిపేట జిలా


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనుదినం జనస్వరం అనే నినాదం తో ముందుకు సాగుతూ.
పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడుతూ..
ప్రజా సమస్యల ను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్న నవతెలంగాణ 8వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా విలేఖరులకు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి...
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామక్కపేట
మం॥ దుబ్బాక, సిద్దిపేట జిల్లా


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ మరియు రక్షా బంధన్ శుభాకాంక్షలు
అనుదినం జనస్వరం అనే నినాదం తో
ముందుకు సాగుతూ. పేద బడుగు బలహీన వర్గాల
పక్షాన నిలబడుతూ.. ప్రజా సమస్యల ను
ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి
తీసుకు వస్తున్న నవతెలంగాణ 8వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా విలేఖరులకు
సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
టి. గంగాధర్
టేక్మాల్


రాఖీపౌర్ణమి మరియు నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనుదినం జనస్వరం అనే నినాదం తో
ముందుకు సాగుతూ. పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడుతూ..
ప్రజా సమస్యల ను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్న
నవతెలంగాణ 8వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా
విలేఖరులకు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు మరియు
రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు
గాగీల్లపూర్ గ్రామప్రజలు.
బింగీ శేఖర్
మం॥బెజ్జంకి, సిద్దిపేట జిల్లా
తడ్కపల్లి రమేశ్


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనుదినం జనస్వరం అనే నినాదం తో ముందుకు సాగుతూ.
పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడుతూ..
ప్రజా సమస్యల ను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి
తీసుకు వస్తున్న నవతెలంగాణ 8వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా విలేఖరులకు
సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
వేల్పుల శంకర్
బీఆర్ఎస్ పార్టీ యస్.సి సెల్ మండల అధ్యక్షులు
కోహెడ, సిద్దిపేట జిల్లా


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనుదినం జనస్వరం అనే నినాదం తో ముందుకు సాగుతూ
పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడుతూ..
ప్రజా సమస్యల ను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి
తీసుకు వస్తున్న నవతెలంగాణ 8వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా విలేఖరులకు
సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
జి. మైపాల్ రెడ్డి గారు
రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు
మం॥ అమీన్‌పూర్, సంగారెడ్డి జిల్లి


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
AJAY POLYCLINIC
CLINIC, DIAGNOSTIC, PHARMACY
Facilities Available
Consultation
Physician
Surgeon
Ortho
Ent / Skin Spist
Gynaecologist
24/7 Ambulance
Pediatrician
Available
VITTAL PHARMACY
ALL Pathological Test, ECG, Health Checkup, X - Ray
ALL Pathological Test, ECG, Health Checkup, X - Ray
గ్రా॥ దోమడుగు, మం॥ గుమ్మడిదల, సంగారెడ్డి జిల్లా


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనుదినం జనస్వరం అనే నినాదం తో ముందుకు సాగుతూ
పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడుతూ.. ప్రజా సమస్యల ను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి
తీసుకు వస్తున్న నవతెలంగాణ 8వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా విలేఖరులకు
సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ
2015-2023
ANNIVERSARY CELEBRATIONS
మీ శ్రేయోభిలాషి...
సంగారెడ్డి జిల్లా

నవతెలంగాణ నవతెలంగాణ నవతెలంగాణ

సమస్యల పరిష్కారానికి కృషి







- తప్పులను ఎత్తిచూపుతూ ప్రజలను చైతన్యం చేస్తున్న నవతెలంగాణ
- 9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక కథనం

నవతెలంగాణ - రామాయంపేట

ఎన్ని సవాళ్లు ఎదురైనా స్వీకరిస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా.. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా ఎత్తిచూపుతూ, ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు సాగుతుంది నవతెలంగాణ దినపత్రిక. సమాజంలోని సమస్యలను గుర్తించడంతో పాటు, వాటి పరిష్కార మార్గాలను కూడా సూచిస్తూ, పనిచేయని పాలకులను, పరిపాలన యంత్రాంగాన్ని ప్రశ్నిస్తూ పయనం సాగిస్తున్నది. ప్రజలను ఆలోచింపజేసే కథనాలు, మరుగున పడ్డ సమస్యలను వెలికి తీయడంలో దీటుగా మారింది. సమస్యలు.. పరిష్కారాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి కృషి చేస్తున్నది.

నవతెలంగాణ ప్రశ్నించిన సమస్యలు కొన్ని..

రామాయంపేట పట్టణంలో ప్రధానంగా ఉన్న సమస్య మెదక్ బైపాస్ రోడ్డు నుండి పోలీస్ స్టేషన్ వరకు, సిద్దిపేట క్రాస్ రోడ్ నుండి ఎస్సీ కాలనీ చివరి వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనుల ఆలస్యం, పర్యవసానంగా పోయిన ప్రాణాలు, అంగవైకల్యాల వల్ల జరిగిన నష్టాల పై పలుమార్లు నవతెలంగాణ ప్రశ్నించింది. పాలకులు రామాయంపేట అభివృద్ధికి నిధుల ప్రకటన చేయడమే తప్ప నిధుల మంజూరు లేకపోవడంతో ఈ విషయమై ప్రత్యేక కథనాలు ప్రచురించింది. ఈ సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి. పట్టణంలో పనులు ప్రారంభించి మధ్యలోనే ఆగిపోయిన మినీ స్టేడియం, మల్లెచెరువు మినీ ట్యాంక్ బండ్ వంటి విషయాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కోట్లు ఖర్చు చేసి 50 పడకల ఆసుపత్రి నిర్మించిన, అందులో డాక్టర్లు లేక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజల అవస్థలను నవతెలంగాణ వెలుగులోకి తీసుకురాగ, ఈ సమస్యకు కొంతవరకు పరిష్కారం లభించినట్లు అయింది. అలాగే పశువుల ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం, బీడీ కార్మికుల సమస్యలు, సంచార కుటుంబాల పిల్లల చదువుల విషయం, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు, మున్సిపాలిటీ అధిక ఇంటి పన్నుల తో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వంటి ఎన్నో పరిశీలనాత్మక, ప్రశ్నించే కథనాలను నవతెలంగాణ ప్రచురించింది. నిరంతరం ప్రజా సమస్యలపై పాలకులను పరిపాలన యంత్రాంగాన్ని ప్రశ్నిస్తూ.. రేపటి తెలంగాణకు తనవంతుగా కృషి చేస్తున్నది నవతెలంగాణ దినపత్రిక.

నిర్భయంగా సమస్యలను ప్రశ్నించేది..



ఏ సమస్య అయినా భయం లేకుండా నిర్భయంగా ప్రశ్నించేది నవతెలంగాణ. ఇప్పటివరకు రామాయంపేట పట్టణంలో ఎన్నో సమస్యలను వెలికి తీసింది. ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గంగా నిలిచింది. తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా నవ తెలంగాణకు శుభాకాంక్షలు.

- బాలమణి,
సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు



ప్రజల పక్షాన నిలబడే పత్రిక



నవతెలంగాణ ప్రజల పక్షాన నిలబడే పత్రిక. వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మేటి. పేదల పక్షాన అంకిత భావంతో పనిచేస్తూ, నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుంటుంది.

- రమేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి

అందరి మన్ననలు పొందుతున్న పత్రిక

అనుదినం జనస్వరంగా ప్రశంసలు

నవతెలంగాణ-బెజ్జంకి

ప్రమాణాలే పణంగా భావించి శాస్త్రీయ దృక్పథంతో ప్రజా పోరాటాలను విజయతీరాలకు చేర్చే పాత్ర పోషిస్తూ తనదైన శైలిలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ, దేశ సమగ్రత, సమైక్యత కోసం కృషి చేస్తూ పత్రికా రంగంలో నూతన ఒరవడితో నిష్పక్షపాతంగా ముందుకు సాగుతోంది నవతెలంగాణ దినపత్రిక. ఆర్థిక వనరులు లేకపోయినా ప్రజలు,పాఠకులు,సామాజిక చైతన్యంతో పత్రికా రంగాన్ని ప్రోత్సహించే వ్యక్తులు,సంస్థల సహాయ సహకారాలతో ముందుకు సాగుతోంది. ఎన్నో విపత్కర పరిస్థితుల్లో కష్టకాలాన్ని సైతం మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రంలో నిలబడింది నవతెలంగాణ పత్రిక. యాజమాన్యం, సిబ్బంది, పాత్రికేయుల సమిష్టి కృషితో అనేక ఆటుపోటులకు తట్టుకుని తన 8వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. కార్మికులు, కర్షకులు, రైతులు, కూలీలు, మహిళలు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాల గొంతుకగా తన వార్తలు,కథనాలు, విశ్లేషణలను అందిస్తోంది.ఆర్థిక, రాజకీయ,సామాజిక, సాంస్కృతిక అంశాలను ప్రజల కోణంలో విశ్లేషిస్తూ సరైన అంచనా కట్టి ప్రజలకు స్పష్టమైన దృక్పథాన్ని అందిస్తోంది.మూఢ విశ్వాసాలు,నమ్మకాల డొల్ల తనం,ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం,అధికారుల అలసత్వాన్ని ఎత్తిచూపుతూ..ప్రజా పోరాటాల్ని ప్రతిభింభించే విదంగా వార్తల్ని ప్రచురిస్తోంది.ప్రజలెదుర్కొంటున్న సమస్యల్ని కనిపెట్టి పాలకుల దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్దిష్టమైన అంశాలతో కథనాలను ప్రచురిస్తుంది.వ్యాపారం కోసం, లాభాల కోసం,రాజకీయ లబ్ది కోసం,వ్యక్తుల మెప్పుకోసం కాకుండా సమాజ హితం కోరుతూ నవతెలంగాణ దినపత్రిక తన ప్రత్యేకతను చాటుకుంటోంది.అందులో భాగంగా బెజ్జంకి మండలంలో ప్రతినోట నవతెలంగాణ ప్రత్యేక పాఠకాదరణ



పొందింది.మండలంలో నవతెలంగాణ అనుదినం జన స్వరం నినాదంతో ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,అయా రాజకీయ పార్టీల నాయకులకు,అధికారులకు వార్తల్ని అందిస్తోంది. పక్షపాతం లేకుండా సబ్బండ వర్గాల సమస్యలు,ప్రభుత్వ భూముల అక్రమణ,భూ నిర్వాసితుల సమస్యలు, అక్రమ ఇసుక,మట్టి రవాణాలు,రైతులు,కార్మికులు,అధికారులు, అయా రాజకీయ పార్టీల నాయకుల వైఫల్యాలు, వ్యవసాయం, అభివృద్ధి,విద్య,వైద్య,ఉపాధి రంగాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వంటి వాటిపై అక్షరాల్ని ఆయుధం చేసి అనునిత్యం వార్తలను నిర్భయంగా అందిస్తూ ప్రశంసలతో పాటు విమర్శలను సమానత్వంతో స్వీకరిస్తూ అత్యత ఆదరణ పొందుతోంది.

సమస్యలకు పరిష్కారం సూచించాలి



పత్రికల్లో వచ్చిన వార్తలను ప్రజలు చదివి నిజాలను నమ్మే విధంగా ఉండాలి. వార్తలను నిజాయితీగా రాశారనే భావన ప్రజల్లో కలగాలి. అప్పుడే పత్రికలు ప్రమాణాలు పాటిస్తాయనే నమ్మకం ప్రజల్లో ఏర్పడుతుంది. ఉహగానాలు వ్రాసేటప్పుడు పరిశీలించి రాయాలి. పత్రికల్లో వచ్చిన సమస్యలకు తమదైన శైలిలో పరిష్కార మార్గం సూచించే విదంగా ఉంటే బాగుంటుంది.8వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ దిపత్రికకు శుభాకాంక్షలు.

- నల్లా వెంకట్ రెడ్డి, తహసిల్దార్ బెజ్జంకి

నిజాలను నిర్భయంగా రాస్తేనే..




పత్రికలు ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా వారధిగా నవతెలంగాణ దినపత్రిక తన వంతు కృషి చేయడం శుభపరిణామం. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. అధికారులు తమ పరిధిలో ఉన్న సమస్యలను మాత్రమే పరిష్కరించేల చోరవ చూపుతారు. తమ పరిధిలో లేని సమస్యలను అయా అధికారుల దృష్టికి తీసుకువెళ్తారు. నిజాలు నిర్భయంగా రాస్తేనే పత్రిక పటిష్టత మేరుగుపడుతోంది.సంయమనంతో పత్రికలు పని చేయాలనేది సూచన మాత్రమే. నవతెలంగాణ దినపత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-దమ్మని రాము,ఎంపీడీఓ,బెజ్జంకి

ప్రజాపక్షపాతి నవ తెలంగాణ

నవ తెలంగాణ - సిద్దిపేట



నిజాలను నిర్భయంగా వెల్లడిస్తూ, తెలంగాణ సమాజానికి సరైన దశ దిశను చూపెడుతున్నటువంటి పత్రిక. అనేక సమకాలీన అంశాలను తనదైన శైలిలో వివరిస్తూ, తెలంగాణ సమాజాన్ని జాగృతం చేస్తున్నటువంటి పత్రిక. జాతీయ, అంతర్జాతీయ అంశాల పట్ల సరైన దృక్పధాన్ని ఎంచుకోవడంలో కీలక భూమిక పోషిస్తున్నటువంటి నవ తెలంగాణ పత్రిక 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు. సమాజాన్ని జాగృతం చేయడంలో నవ తెలంగాణ ఎంచుకున్న మార్గం చాలా గొప్పది. అనేక సమస్యలను ప్రతి పౌరునికి అర్థమయ్యే విధంగా ఆయా సమస్యల పట్ల సరైన వైఖరి పౌరులు ఏర్పరచుకునేందుకు నవ తెలంగాణ పత్రిక చేస్తున్న కృషి అభినందనీయం. అనేక సమస్యలలో ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ నిరంకుష వైఖరిని ఎప్పటికప్పుడు ఎండబడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నటువంటి నవతెలంగాణ ఇంకా ఎన్నో వార్షికోత్సవాలు జరుపుకొవాలని, ప్రజా పక్షాన కొనసాగాలని కోరుకుంటూ మరొకసారి అభినందనలు. నవ తెలంగాణ విలేకరులకు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- రఘు, తపస్,
జిల్లా అధ్యక్షులు, సిద్దిపేట

మరోసారి సీఎం కేసీఆర్‌నే గెలిపిస్తాం

- గజ్వేల్‌లో మొదలైన ఏకగ్రీవ తీర్మానాలు
- మరోసారి ఎమ్మెల్యే, సీఎంగా కేసీఆర్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రస్తుతం ఎన్నికల సీజన్ వచ్చేసింది.. సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం లో ఎన్నికల కసరత్తు అన్ని పార్టీల్లో మొదలైంది.. మూడోసారి సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల నుండి ఎమ్మెల్యే బరిలో పోటీ చేస్తున్నారు. గజ్వేల్ నుండి సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని, లక్ష మెజారిటీతో గెలిపిస్తామని బిఆర్ఎస్ నాయకులు ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. మూడోసారి ఎమ్మెల్యే,సీఎం గా కెసిఆర్ ను చేసి హ్యాట్రిక్ సాధించాలన్నదే బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్యంగా పెట్టుకున్నారు.ఇందుకు ఎఫ్డీసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్. సి రాజమౌళి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు దేవి రవీందర్, చిట్టి దేవేందర్ రెడ్డి, ఎవరికి వారుగా బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శ్రమిస్తున్నారు. ఇతర పార్టీల నుండి నిత్యం బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరికలు భారీగా జరుగుతున్నాయి. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవాలని గజ్వేల్ నాయకులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గంలో ఏకగ్రీవ తీర్మానాలు మొదలయ్యాయి. ఒక బీఆర్ఎస్ పార్టీకి తప్ప మరే ఏ పార్టీ ఇక్కడ ఉనికిని చాటుకోకుండా వారి ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు నివేదికల సిద్ధం చేసుకుంటున్నారు ప్రజల్లో సీఎం కేసీఆర్ చేసిన అభి వృద్ధి ని ఎజెండాగా పెట్టుకొని ఓటర్లను అభ్యర్థించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈసారి సీఎం కేసీఆర్ గజ్వేల్ లో ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్రానికి సీఎంగా నిలుపలన్నదే లక్ష్యంగా పెట్టుకొని పార్టీ నాయకులు ముందుకు వెళ్తున్నారు. మంగళవారం కొండపాక మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేవి రవీందర్ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఎం కేసీఆర్ ను లక్ష మెజారిటీతో గజ్వేల్ ఎమ్మెల్యేగా నిలిపేందుకు ఇది ప్రారంభం మాత్రమే అన్న విధంగా చూపించారు. అటు కామారెడ్డిలో ఈసారి సీఎం కేసీఆర్ పోటీ చేయాలని స్థానిక నాయకులు కోరుతున్నట్లు సమాచారం. సీఎం కేసీఆర్ కామారెడ్డిలో పోటీ చేస్తే అక్కడ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.గజ్వేల్ లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, ఇతర పార్టీలు బిజీబిజీగా ఉన్నాయి.. ఇప్పటినుండి ఎన్నికల ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు.. గజ్వేల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డీసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉడెం కృష్ణారెడ్డి, క్రియాశీలకంగా వ్యవహారాలను చూసుకుంటున్నారు.అటు కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి గజ్వేల్ నియోజకవర్గం లో అన్ని గ్రామాల్లో పాదయాత్ర నిర్వహిస్తున్నారు. మరోపక్క మాదాడి జస్వంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు పార్టీలో రెండు వర్గాల మధ్య సయోధ్య కుదరక పార్టీ అధిష్టానం నియోజకవర్గ అభ్యర్థులను ప్రకటించలేకపోయింది. బిజెపి సైతం ఇటీవల కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని గజ్వేల్ కి పిలిపించింది. వారి ఉనికిని చాటుకునేందుకు బడా, బడా నాయకులను గజ్వేల్ నియోజకవర్గం లో పర్యటనలు



చేస్తున్నారు. బి ఆర్ ఎస్ పార్టీని ఎదుర్కొని బిజెపి గద్దెనెక్కే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు గజ్వేల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ కు కంచుకోటగా ఉండడంతో ఇతర పార్టీలు ఎక్కువ శ్రమ పడాల్సి వస్తుంది. సిపిఐఎం పార్టీ నాయకులు ఎన్నికల ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు.. పేదవారికి అందవలసిన మౌలిక సదుపాయాలపై అధికారుల, ఉన్నతాధికారులపై ఒత్తిడిని తీసుకువస్తుంది.. డబుల్ బెడ్ రూమ్ ల విషయంలలో సిపిఐ ఎం పార్టీ పేదలకు న్యాయం చేసే విధంగా ముందుకు దూసుకు వెళుతుంది. ఈ ఎన్నికల సీజన్ లో పోటీ బిఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య పోరా హెూరీగా ఉండే పరిస్థితులు కనిపిస్తున్నాయి... ఈసారి బి.ఆర్.ఎస్ పార్టీకి కాంగ్రెస్ గట్టి పోటీ ఇచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయని స్థానికుల నుండి అందుతున్న సమాచారం... ఏది ఏమైనా గజ్వేల్ నియోజకవర్గంలో ఈసారి ఎన్నికలు కీలకంగా మారనున్నాయి...





అన్ని రంగాల్లో ప్రజ్ఞాపూర్ అభివృద్ధి

- సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి
- మంత్రి హరీశ్‌రావు నిరంతర పర్యవేక్షణ
- వందల కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు
- నాడు గ్రామం నేడు పట్టణం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

పదివేల జనాభా దాటిన ప్రజ్ఞాపూర్ గ్రామం అంచలంచేలుగా ఎదుగుతోంది. సమైక్య పాలనలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు పట్టణాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రజ్ఞాపూర్ గ్రామం నేడు అన్ని రంగాలలో ముందుకు పోతుంది. నాడు గ్రామంగా ఉన్న నేడు అన్ని అంగులతో పట్టణ శోభ సంతలించుకుంది. ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి కోట్లాది రూపాయల నిధుల విడుదల మంత్రి హరీష్ రావు నిరంతర పర్యవేక్షణ లో ఉంది. ఫలితంగా అభివృద్ధి గడిచిన తొమ్మిది సంవత్సరాలలో గలినియగా మార్పు చెందింది. దీనికి తోడు స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయడం మూలంగా సకాలంలో అభివృద్ధి చెందింది. ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి నుండి గజ్వేల్ వరకు మూడు కిలోమీటర్ల రెండు లైన్ల రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించారు. ఈ రోడ్డుపై బటర్ఫ్లై లైట్లువేశారు.ప్రజ్ఞాపూర్ గజ్వేల్ 22 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డును వేశాను. ఔటర్ రింగ్ రోడ్డుపై నాలుగు ఫ్లైఓవర్లను నిర్మించారు. అదేవిధంగా ఆరు వై జంక్షన్ లను నిర్మించారు. దీంతో అత్యంత ఆధునాతనంగా రోడ్ల నిర్మాణం ప్రయోగాల నిర్మాణం పూర్తి కావడంతో కొత్త కాంతులు తెలుస్తున్నాయి. ప్రజ్ఞాపూర్ గ్రామంలో ఏసీపీ కార్యాలయం ఏర్పాటుచేశారు. మూడున్నర కోట్లతో(రూ.3.5 కోట్లతో) నూతన బస్టాండ్ నిర్మాణం జరుగుతుంది. గ్రామంలో నాలుగు మున్సిపాలిటీ వార్డులు ఉండగా, 7500 ఓటర్లు ఉన్నారు. జనాభాపరంగా పదివేలకు పైగా నివాసముంటున్నారు. అన్ని వార్డులలో అండర్ డ్రైనేజీ నిర్మాణం అంతర్గట్ల రోడ్ల నిర్మాణం పూర్తయింది. ప్రజ్ఞాపూర్ గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంది. పదుల సంఖ్యలో భారీ





వెంచర్లు వెలిసాయి. భూములు ప్లాట్ల ధరలు ఊహించనంతగా పెరిగాయి. పాత గ్రామం స్థానంలో నూతన పట్టణం సంతరించుకుంది. ప్రజ్ఞాపూర్ గ్రామం హైదరాబాద్ కు కేవలం 40 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో ఉద్యోగులు ప్రజలు రాకపోకలు విరివిరిగా సాగిస్తున్నారు. అన్ని రకాల దుకాణాలు నిలుస్తున్నాయి. విద్య వైద్య సదుపాయాలకు నిలయంగా మారింది. ఇటీవల కాలంలో కార్పొరేట్ ఆస్పత్రులు నెలకొల్పుతున్నారు. అన్ని రకాల వైద్య పరీక్షల తో పాటు చికిత్స అందిస్తున్నారు. ప్రతినిత్యం ప్రజ్ఞాపూర్ చౌరస్తా జన సందోహంగా నిరంతరం కొనసాగుతుంది. స్వల్ప కాలంలో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం ప్రజలు



హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర పాలకులు తమ చెంత ఉండడం తమ ప్రాంతానికి కలిసి వచ్చిందని చెప్పుకుంటున్నారు.

సామాజిక వర్గాల గొంతుక



సామాజిక వర్గాల గొంతుకగా నవతెలంగాణ తన వార్తలు, కథనాలను వినిపిస్తోంది. రాష్ట్రంలో కొనసాగుతున్న సామాజిక వివక్ష, అణచివేత, దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలను బలపరుస్తూ వార్తలు ఇస్తుంది. సామాజిక న్యాయం కోసం జరిగే ఉద్యమాలను బలపరుస్తోంది.

– అతిమేల మాణిక్యం, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

ప్రజా గొంతుక



నవతెలంగాణ పత్రిక ప్రజా గొంతుక పత్రిక, సమాజంలో సమస్యలు ఎదుర్కొంటున్న సమస్త ప్రజల బాధలను బయటకు తీస్తున్న పత్రిక నవతెలంగాణ పత్రిక, ప్రజా సమస్యలు ,ప్రజా పోరాటాలు, ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు బయటకు తీస్తూ ప్రజల దృష్టికి , పాలకుల దృష్టికి చేస్తున్న పత్రిక నవ తెలంగాణ పత్రిక.

–కె.రాజయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

కష్టజీవుల గొంతుక నవతెలంగాణ



కష్టజీవుల గొంతుకగా నవతెలంగాణ నిలుస్తోంది. ప్రస్తుత పెట్టుబడి సమాజంలో కష్టజీవులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సమగ్ర అవగాహనతో కథనాలు ప్రచూరిస్తూ వాటి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం ప్రధాన భూమిక పోషిస్తుంది. పేద ప్రజల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తుంది.

– ద్యాగటి సురేందర్, వింజపల్లి ఎంపీటీసీ

ప్రత్యేక ఒరవడితో..



నవతెలంగాణ-కోహెడ: జర్నలిజంలో ఒక ప్రత్యేక ఒరవడితో ముందుకు సాగుతూ విజయవంతంగా ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న నవతెలంగాణ పత్రికకు శుభాకాంక్షలు. నిర్భీతిగా, నిష్పక్షపాతంగా వార్తలను అందిస్తున్న విలేకరులకు ప్రచూరిస్తున్న సంపాదకులకు అభినందనలు. ఆధునిక సాంకేతిక విధానాన్ని అనుచరిస్తూ, అనుదినం జనస్వరమే ధ్యేయంగా విభిన్న రకాల పాటకులను మెప్పిస్తున్న నవతెలంగాణ భవిష్యత్తులో మరింత ప్రజాదరణ పొందాలని కోరుకుంటున్నాను.

– అబ్దుల్ ఖదీర్, మండల కోఆప్షన్ సభ్యులు

నిష్పక్షపాత వార్తలు



నవతెలంగాణ-కోహెడ

ఉన్నది ఉన్నట్లుగా నిష్పక్షపాతంగా వార్తలనందిస్తూ 7వ వార్షికోత్సవాలు పూర్తి చేసుకొని 8వ వసంతంలోకి అడుగుపెడుతున్న నవతెలంగాణ దినపత్రికకు అభినందనలు. ప్రజాప్రయోజనాలే ధ్యేయంగా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ నిలుస్తోంది. ముఖ్యంగా కష్టజీవుల పక్షాన నిలబడే ఏకైక పత్రికగా పేరుగాంచింది. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ ప్రజల వాయిస్‌ను అందిస్తూన్న పత్రికకుశుభాకాంక్షలు.

– వేల్పుల శంకర్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు









ప్రజల గొంతుక నవతెలంగాణ



నవ తెలంగాణ దినపత్రిక నిరంతరం ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్నది. సిద్ధిపేట జిల్లాలో మల్లన్న సాగర్ తో పాటు కెనాల్ ఇతర ప్రాజెక్టులలో నిర్వాసితులైన వారికి సరైన నష్టపరిహారం ఇవ్వాలని పోరాడుతున్న నిర్వాసితులకు ఎంతో అండగా నిలిచింది.నిరంతరం ప్రజా సమస్యలను,కార్మికుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి చేరవేస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిష్పక్షపాతంగా పనిచేస్తున్నది.తమ హక్కుల కోసం పోరాడుతున్న కార్మికులకు కర్షకులకు అండగా నిలుస్తూ అనేక సేవలందిస్తున్న నవ తెలంగాణ దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

– జి.భాస్కర్, సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు







మేనిఫెస్టో

గుట్టలూ పుట్టల్లానే
ప్రజాభీష్టాల్నీ
నేలమట్టం చేసేస్తున్నాం
ఎవరికేని అభ్యంతరాలుంటే
సత్ప్రవర్తన కింద విడుదలైన
దేశభక్తుల జైలుగదులు
ఖాళీగానేవున్నాయి

కాలువలూ, కరకట్టలూ
రైల్వేలూ రహదారులూ
ప్రాజెక్టులూ పంపకాలూ పోను
మిగులు భూములన్నీవేలంవేస్తున్నాం
నిరుపేదలెవరైనా
నిరభ్యంతరంగావేలంపాటకురావచ్చు
నిర్ణయించే రేట్లు మాత్రం
కార్పోరేట్ కనుసన్నల్లోనే

యుద్దాలు ఉద్యమాలంటూ
ఊరేగింపులు లేవదీస్తే ఉపేక్షించేదిలేదు
ట్వంటీఫోర్సెవెన్ త్రీసిక్స్ఫైవ్ డేస్
నిషేదాజ్ఞలు అమల్లోవుంటాయి
ఉల్లంఘించినవారు దేశద్రోహులుగా
నమోదుచేయబడుతారు

చెట్టూ పిట్టలకు గురిపెట్టి
ఊర్లకు ఊర్లను సర్దుబాటుచేసేస్తాం
అడవుల కడుపుల్నిచీల్చి
అపార రత్న సంపదల్నివెలికితీయించి
అంతర్జాతీయ విఫణిలో
అమ్మకానికి పెడతాం
అన్యాయం అమానుషం
అఘాయిత్యాలంటూ గగ్గోలుపెడితే
అండాసెల్ లు ఉండనేవున్నాయి

ఉపాధులూ ఉద్యోగాలంటూ
ఊకదంపుడు పనులుమానుకోవాలి
ఉచితానుచితాల్లో
మీరుదేనికర్హులో దరఖాస్తుచేసి
వరుసక్రమంలో నిలబడి
వంతు వచ్చేవరకువేచిచూడాలి

చెంచాలు చేతులతో
పనిలేకుండా
నేరుగా ముద్దదిగే పద్ధతుల్ని
అన్వేషిస్తున్నాం
చప్పట్లుకొడితే
మీ తలుపులుతట్టే
చట్టాలకురూపకల్పనచేసేస్తున్నాం

నమ్మండి
ప్రమాణం చేసి చెపుతున్నాం
అరికాలికి ముళ్ళుదిగితే
పంటితో పీకేసే
ప్రణాళికల్ని రచిస్తున్నాం



- కొండి మల్లారెడ్డి
తెలంగాణ రచయితల వేదిక,
రాష్ట్ర అధ్యక్షులు
సెల్: 9652199182

ప్రజల మనోభావాలకు అద్దం పట్టే..



నవతెలంగాణ-కోహెడ

ప్రజల మనోభావాలకు అద్దం పట్టే పత్రిక నవతెలంగాణ. ప్రజల సమస్యలను వెలికి తీసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పత్రిక. కార్మికులు, ఉద్యోగులు, రైతులు పక్షాన ఎక్కువగా వార్తలు రాస్తుంది. రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాల కోసమే పనిచేస్తుంది. నవతెలంగాణ విలేకరులకు, సిబ్బందికి వార్షిక దినోత్సవ శుభాకాంక్షలు. - **కొక్కుల కీర్తి సురేష్, ఎంపీపీ**

ప్రజా సమస్యల వెలికితీతలో దిట్ట



నవతెలంగాణ జహీరాబాద్

ప్రజా సమస్యలను వెలికి తీయడంలో నవ తెలంగాణ జహీరాబాద్ నియోజకవర్గంలో తనకంటూ ఒక ముద్ర వేసుకుంది. అట్టడుగు వర్గాల పక్షాన ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు, పాలకుల దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్న నవతెలంగాణకు అభినందనలు. ఇలాంటి వారోత్సవాలు మరెన్నో మునుముందు మరెన్నో జరుపుకొని పేద ప్రజలకు అండగా నిలవాలని విజ్ఞప్తి.

– కె.మాణిక్యరావు, ఎమ్మెల్యే

గజ్వేల్‌లో కాంగ్రెస్ బలోపేతం చేస్తాం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సరెడ్డి నాయకత్వంలో 2023లో గజ్వేల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నం. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఇంటింటి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో స్పందన వస్తోంది. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత కనిపిస్తుంది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కోట్లాది రూపాయల నిధులు మంజూరు అవుతున్నాయని అధికార పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించుకుంటున్నారు.

– నక్క రాములుగౌడ్, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి

ప్రజా ఉద్యమాలకు ఊపిరి



నవతెలంగాణ- గజ్వేల్

ప్రజా ఉద్యమాలకు నవ తెలంగాణ దినపత్రిక ఊపిరి పోస్తోంది. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలే పరిష్కారం దిశగా పని చేస్తోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధివిధానాలను ఎండగడుతూ ముందుకు సాగుతోంది. ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడంలో నవతెలంగాణ కీలక పాత్ర పోషించింది. గజ్వేల్ ప్రాంతంలో ప్రజా ఉద్యమాలకు దశాబ్దాల కాలంగా అండగా నిలబడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు నవ తెలంగాణ తన పాత్ర పోషిస్తోంది. 8వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు.

– సందబోయిన ఎల్లయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

విద్యారంగ సమస్యల పరిష్కారంలో నవ తెలంగాణ పాత్ర గొప్పది



నవ తెలంగాణ - సిద్దిపేట

జిల్లాలో విద్యారంగ సమస్యలు పరిష్కారంలో నవతెలంగాణ దినపత్రిక కథనాలను అందిస్తూ సమస్యల పరిష్కరించడంలో తన పాత్ర గొప్పది. విద్యార్థుల సమస్యలు, వారికి రావలసిన స్కాలర్ షిప్ లు, విద్యా సంస్థలకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి , విద్యార్థులు, విద్యాసంస్థలు పడుతున్న భాదలను చూపిస్తూ, వాటికి పరిష్కార మార్గాలను చూపిస్తున్నది. హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, గురుకుల పాఠశాలలో, హాస్టల్లో నెలకొన్న సమస్యలు, కస్తూర్బా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యలను వార్తలో రూపంలో ప్రచురిస్తూ వారికి అండగా నిలుస్తున్నది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్రను కథనాలు, వార్తల రూపంలో ప్రచురించి తమకు ఉత్తేజాన్ని తెచ్చింది. ఎనిమిదో వార్షికోత్సవ సందర్భంగా నవ తెలంగాణ విలేకరులకు సిబ్బందికి శుభాకాంక్షలు.

– దాసరి ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

ఎంపీతో అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ దుబ్బాక రూరల్

మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభా కర్ రెడ్డితోనే దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి సాధ్య మని దుబ్బాక నియోజకవర్గ యువజన విభాగం నాయకులు దమ్మగౌని ప్రశాంత్ గౌడ్ అన్నారు. బుధవారం నూతన అక్బర్ పేట్ భూంపల్లి మండల పరిధిలోని పోతరెడ్డిపేట లో విలేఖర్లతో మాట్లాడారు. గత ఉప ఎన్నికల్లో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు మాయ మాటలు నమ్మి యువత మోసపోయారని , ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతో అభివృద్ధి జరుగుతుం దని నమ్మి యువత ఎంపీ సమక్షంలో భారీగా చేరుతున్నారని అన్నారు. దుబ్బాక లో తిరిగి మెదక్ ఎంపీ నీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించడం కోసం యువత సిద్దంగా ఉన్నారని అన్నారు.

కేపీఆర్ గెలుపుతోనే మార్పు సాధ్యం



నవతెలంగాణ- దుబ్బాక

మంచితనం, అనుకున్న పనిని పూర్తిచేసే సత్తా, నియోజకవర్గానికి నిధులు తెచ్చే దమ్మున్న లీడర్ మెదక్ ఎంపీ,బిఆర్ఎస్ దుబ్బాక అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అని అతని గెలుపుతోనే దుబ్బాక భవిష్యత్తు మార్పు సాధ్యమని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీరాం రామకృష్ణ ప్రభు అన్నారు. బుధవారం దుబ్బాకలో ఆయన మాట్లాడారు.దుబ్బాకకు కావాల్సిన నిధులు తెచ్చే సామర్థ్యమున్న నాయకుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అని, ఆయన సారధ్యంలోనే దుబ్బాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కేపీఆర్ మంచితనం,సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఆయనకు భారీ మెజార్టీని అందిస్తాయన్నారు.వచ్చే ఎన్నికల్లో ఎంపీ ప్రభాకర్ రెడ్డి దుబ్బాక ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని భారత్ నగర్ లోగల శ్రీవాణీ టెక్నో స్కూల్లో బుధవారం రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థినిలు విద్యార్థులకు స్వీట్లు తినిపిస్తూ రాఖీలు కట్టారు. తమ శ్రేయస్సు కోరుతూ రాఖీలు కట్టడం పై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

















సిద్దిపేట కాంగ్రెస్ టికెట్ సూర్యవర్మకే ?





- ఓబీసీ కోటాలో వర్మ పేరు పరిశీలన
- సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ఆధరణ
- అధిష్టానం పిలుపు మేరకు పార్టీ కార్యక్రమాలు
- వైద్యడుగా రాజకీయ నాయకుడుగా ప్రజల్లోకి

నవతెలంగాణ-సిద్దిపేట

సూర్యచంద్ర వర్మ వైద్య రంగంలో సామాజిక బాధ్యతగా ఉచిత వైద్య క్యాంపులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేశారు. తండ్రి వారసత్వంతో రాజకీయాల్లోనూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. ఓబీసీ సెల్ జాతీయ, రాష్ట్ర నాయకులతో పాటు టీపీసీసీ అధ్యక్షులతో సన్నిహిత సంబంధాలున్నాయి. వైద్యుడుగా.. రాజకీయ నాయకుడుగా ప్రజల కోసం పని చేస్తున్న సూర్య వర్మ వచ్చే ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుంచి సిద్దిపేట గడ్డ నుంచి అసెంబ్లీలో అడుగుపెట్టాలని ఆశపడుతున్నారు. ఓబీసీ కోటాలో టికెట్ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయనే చర్చ ఉంది. పార్టీ అధిష్టానం ఇచ్చే పిలుపుల్ని అందుకుని పార్టీ కోసం పని చేస్తున్న సూర్యవర్మ సౌమ్యుడిగా ప్రజాధరణ కల్గిన నాయకుడుగా పేరుగాంచారు.

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ టికెట్ ఓబీసీ కోటాలో సూర్య వర్మనే వరించనున్నదని గాంధీభవన్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. సిద్దిపేట నియోజకవర్గంలో నుంచి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ లక్కరసు సూర్య వర్మ ఆశిస్తున్నారు. పార్టీ కూడా అతనికే టికెట్ ఇచ్చేందుకు మొగ్గు చూపుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు ఆశిస్తున్నారు. తండ్రి లక్కరసు ప్రభాకర్ వర్మ రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని దాన్ని కొనసాగింపుగా సూర్య వర్మ రాజకీయాల్లోకి వచ్చారు. రాజకీయాలలోకి వచ్చిన అనతి కాలంలోనే సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు.



అధిష్టానం ఎలాంటి పిలుపు ఇచ్చినా ఆ పిలుపును అందుకొని అన్ని కార్యక్రమాలు విజయవంతం చేస్తూనే ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండదండలు అందజేస్తూ... వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున యువకుడికి బీసీ సామాజిక వర్గానికి ఇవ్వాలని అధిష్టానం నుంచి సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో సూర్య వర్మకే వంద శాతం టికెట్ వచ్చే అవకాశాలున్నాయి. గత కొద్దికాలం నుంచి ప్రజలతో మమేకమవుతూ, చిన్నకోడూరు, సిద్దిపేట అర్బన్ రూరల్ టౌన్‌లో విస్తృతంగా పర్యటించడమే కాక నంగునూరు లాంటి మారుమూల ప్రాంతాలలో కూడా పర్యటిస్తున్నారు. సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గంపై తన వంతు పాత్రను ప్రతిబింబిస్తున్నారు. సూర్యవర్మకు రాష్ట్ర ఓ బిసి సెల్ అధ్యక్షుడితో పాటు జాతీయ అధ్యక్షుడితో కూడా స న్నిహిత సంబంధాలున్నాయి. జాతీయ అధ్యక్షుడుతో ఉన్న సంబంధాలతో ఈసారి టికెట్ ఆయనకే దక్కుతుందని ఆశా భావం కాంగ్రెస్ వర్గాలలో వ్యక్తమవుతోంది. వచ్చే నెలలో కాంగ్రెస్ జాబితా ప్రకటించనున్న నేపథ్యంలో సూర్యవర్మ పేరు అందులో ఉంటుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అనుచరులు, యువకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సమస్యలపై స్పందించడంతో పాటు సేవా కార్యక్రమాలపై దృష్టిని కొనసాగిస్తూ వర్మ సిద్దిపేటలో తనకంటూ ఒక గ్రూపు ఏర్పాటు చేసుకున్నట్లు గ్రామగ్రామాన చెప్పుకుంటున్నారు.

ప్రజల నాడి తెలిసిన వైద్యుడిగా..

చదువుకునే వయసు నుంచి రాజకీయాల పట్ల ఆసక్తితో తండ్రి బాటలో ప్రయాణం చేస్తూ... ఉన్నత చదువులు చదివి వైద్యుడిగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ... వైద్యుడిగా కొద్దిమందికే సేవ చేయవచ్చని.. అదే రాజకీయాల్లో ఎంతో మందికి సహాయపడవచ్చనే ఆలోచనతో తనదైన శైలిలో కాం గ్రెస్ నియోజకవర్గ రాజకీయాల్లో ముందుకు వెళుతున్నారు లక్కరసు సూర్యచంద్ర వర్మ. సిద్దిపేట నియోజకవర్గ ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచు కోటానికి ఉండేది. దశాబ్దాలుగా ఇక్కడ కాంగ్రెస్‌కు కనీసం డిపాజిట్ దక్కడం లేదు. కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే యువత శక్తి ఏమిటో చూపిస్తానని డాక్టర్ సూర్య చంద్ర వర్మ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆయన తండ్రి ప్రభాకర్ వర్మ సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్‌లో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ప్రజా ప్రతినిధిగా పార్టీ బాధ్యతలను కూడా సమాం తరంగా మోస్తూ కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడానికి కారణమయ్యాడని.. తండ్రి బాటలో పయనిస్తూ యువత రాజకీయాల్లోకి వస్తేనే సమాజంలో మార్పు తీసుకురా వచ్చననే సత్సంకల్పంతో అత్యంత సౌమ్యుడుగా ప్రజలలోకి దూసుకు వెళుతున్నారు సూర్యచంద్ర వర్మ.

ప్రజలకు అండగా..

ప్రజల నాడి పట్టుకునే వైద్యుడుగా సిద్దిపేటలో స్థిరపడిన డాక్టర్ సూర్య చంద్ర వర్మ ఎదుటివారు ఆపదలో ఉన్నప్పుడు తనవంతు సహాయం చేస్తూ తోడ్పడుతున్నారు. కొవిడ్ సమయంలో పేదవారికి అండగా నిలిచి నిత్యావసర సరుకులు అందించడంతో పాటు ప్రజలలో మమేకమై మంచి ఆదరణ పొందారు. వైద్యుడిగా ప్రజల నాడీ తెలిసిన సూర్య చంద్ర హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి తనవంతుగా పేదలకు ఉచిత వైద్య సేవలు అందించారు. రాబోయే రోజులలో మరిన్ని హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ అండగా ఉంటానని సూర్యచంద్ర వర్మ పేర్కొంటున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా... చిన్ననాటి నుండి రాజకీయాల పట్ల ఆసక్తితో ముందుకు కొనసాగుతున్నారు. వైద్య విద్యను అభ్యసించారు. 2009వ సంవత్సరంలో తన వైద్య విద్యను పూర్తి చేసి దంత వైద్యుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. మూడు నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో కీలక భూమిక పోషిస్తూ విరివిగా కార్యక్రమాలు నిర్వహించడంలో విజయవంతమయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా ముందుండీ నడిపి యువకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. సీనియర్ నాయకులను కలుస్తూ అందరి ఆదరణ పొందుతూ వివాదాలకు తావు లేకుండా కార్యక్రమాలు కొనసాగిస్తున్న సూర్యచంద్రవర్మ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ సాధించడం ఖాయం అనే చర్చ కొనసాగుతోంది.

తండ్రి వారసత్వం

కాంగ్రెస్ పార్టీ తన కుటుంబం లాంటిదని, దశాబ్ద కాలంగా ఆ పార్టీతో తనకు అనుబంధం ఉందని, తన తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ అదే ఆశయంతో.. అదే బలంతో టికెట్ కావాలని కోరుకుంటున్నానని సూర్యచంద్ర వర్మ అంటున్నారు. ఎంతోమంది సిద్దిపేటలో కాంగ్రెస్ టికెట్ పొందేందుకు అర్హులే... అవకాశం ఇస్తే అందరినీ కలుపుకొ నిపోయి తన సత్తా ఏమిటో చాటుతానని, పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సూర్యచంద్ర వర్మ పేర్కొంటున్నారు.

అనుదినం.. జనవరమై..

- అనుదినం... జనస్వరంగా ముందుకు
- నిజాయితీ నిబద్ధతతో అడుగులు
- పేదల ఆశీస్సులే పత్రికకు రక్షణ
- మతోన్మాద ఎత్తుగడలు, పాలకుల వైఫల్యలను ఎత్తిచూపి జనాదరణ
- నవ తెలంగాణ ఎనిమిదేండ్ల ప్రస్థానం

నవతెలంగాణ ఝరాసంగం

నవ తెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవంలోకి అడుగులిడిన సందర్భంగా... ప్రతిరోజు వ్యాసాల నుంచి సమకాలీనం, మొత్తం ప్రజల, ప్రత్యేకించి దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలు మొదలైన ప్రజానీకపు సంస్కృతీ సంప్రదాయాలను, పర్వదినాలను వివరిస్తూ, విశ్లేషిస్తూ సాగుతున్న 'జాతర' నుండి 'సంస్కృతీ సౌరభాలు' ను, కుల వివక్ష, కుల సమస్య పరిష్కారాలను వివరిస్తున్న 'చార్వాక' నుండి 'సామాజిక దృక్పథం'ను, సాహిత్యరంగంలో వ్యక్తమవుతున్న ధోరణులు, ప్రక్రియలు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ముందుకొస్తున్న వివిధ అంశాలు, సాహితీ రంగ ప్రముఖులు వారి ప్రత్యేకతలు, విశిష్టతలను వివరిస్తున్నది. నవతెలంగాణ దినపత్రిక తీరుతెన్నులను సూక్ష్మంలో మోక్షంలా అద్దం పడతాయి. అంతేకాదు, అనుదినం ప్రజా, కార్మిక పక్షాన వెలువడే కథనాలన్నీ ఒక్కొక్కటి దేనికదే ఆయా అంశాల అవగాహనకు చక్కగా దోహదపడుతుంది. ఇలా తెలుగు దినపత్రికలలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకుందనీ చెప్పడంలో అతిశయోక్తి లేదు.

ప్రజాశక్తితో మొదలై....నవతెలంగాణగా

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో ప్రజాశక్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే పరిమితం కాగా, నవతెలంగాణ గా ఆ వారసత్వాన్ని నేటికీ కొనసాగిస్తోంది. సాధారణ ప్రజానీకానికి హాని చేసే ఆర్థిక విధానాలు, కార్పొరేట్ యుక్తులు, మతోన్మాద ఎత్తుగడలు, పాలకుల వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎత్తి చూపి జనాదరణ పొందుతోంది. దినపత్రికలు టిషఌ్య పేపర్ల కాదు.... న్యూస్ పేపర్ల ఉండాలని ఆచరణలో చూపెడుతోంది. ఆ లక్ష్యసాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా తన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకొని ప్రతినిత్యం వార్తల సేకరణ చేసన్తూ జనాలను ఆకర్షిస్తుంది. జాతీయ అంతర్జాతీయ పరిణామాలను క్షుణ్ణంగా విశ్లేషిస్తుంది. అంతేకాకుండా స్థానిక వార్తలకు పెద్దపీట వేస్తోంది. తెలంగాణ గడ్డ నుంచి వెలువడుతున్న ప్రధాన పత్రికలలో నవతెలంగాణ ఈ సమూచిత స్థానాన్ని సంపాదించుకుంది అని చెప్పడంలో అతిశక్తి లేదు.

ప్రజా సమస్యలపై అనుదినం పోరాటం

నవతెలంగాణ పత్రిక ప్రజా, పేదల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ నిలుస్తోంది. మండలంలోని భూ నిర్వాసితులు, నిమ్జ్ రైతులపై జరుగుతున్న అన్యాయాలను, ప్రాజెక్టులో కోల్పోతున్న రైతుల భూములకు నష్టపరిహారం చెల్లింపు సమస్యలపై, నిరుద్యోగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలోనూ కీలక పాత్ర పోషిస్తుంది.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు కనీస వేతనాల చెల్లింపులలోనూ, ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని చెప్పడంలోనూ ముందు వరుసలో నిలువగా, గ్రామపంచాయతీ కార్మికులు, జేపియస్ క్రమ బద్దికరణ, వివో ఏ ల పోరాటం, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుంది. అంతేకాకుండా పోడు భూముల సమస్యలను, గత కొన్ని రోజులుగా చేపడుతున్న డిమాండ్లను పరిష్కరించాలని ఎన్నో కథనాలను ప్రచురించి ప్రజా కార్మిక పక్షాన నిలిచింది.

కార్పొరేట్ పత్రికలకు దీటుగా..

నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక కార్పొరేట్ పత్రికలకు దీటుగా నిలుస్తోంది. ప్రతి వార్తలోనూ ప్రజా కోణాన్ని ఆవిష్కరిస్తున్న పత్రిక ఏది అని అంటే అది నవతెలంగాణ మాత్రమే. అంతేకాకుండా కరోనా ఆర్థిక సంక్షోభంలోనూ ఉద్యోగులు ఎన్నో త్యాగాలకు వచ్చి పత్రికను నిలబెట్టారు. సంచలనాలకు చోటు ఇవ్వకుండా పత్రిక నిలుస్తోంది. ప్రజల దృష్టితోనే వార్తా విశేషణలు, వ్యాఖ్యానాలు అందిస్తోంది. ఆర్థికంగా అట్టడుగున ఉన్నా కూడా ప్రజల గొంతుకను వినిపిస్తోంది. కార్మిక కర్షక పోరాటాలు విద్యారంగ సమస్యలు విద్యార్థి నుండి వృద్ధుల వరకు అనేక సమస్యలను జనం ముందుకు తెస్తు ప్రజా పక్షాన నిలబడి పోరాడుతోంది. అంతేకాకుండా బడుగు బలహీన వర్గాల గొంతుకగా నిలుస్తోంది. ప్రత్యేకించి స్త్రీలను ఈ నాగరక సమాజంలో కూడా వివక్ష చూపుతున్న తరుణంలో ' మానవై ' ముందుకు కదులుతోంది. మరి ముఖ్యంగా రాజ్యాంగ పరిరక్షణకై పౌరుల నైతిక విలువలను కాపాడుతూ కదమై కదులుతోంది నవతెలంగాణ. బడుగు జీవులకు కష్టం కలిగిన ప్రతి చోట... బడా కార్పొరేట్ శక్తుల పోరాటభావుట... పాలకుల, రాజకీయ జమ్ముక్కులను ఎండగట్టుట... ఇలా ప్రతి విషయంలోనూ నవతెలంగాణ తన పంథాను కొనసాగిస్తూ అందరికీ చేరువైంది. నవతెలంగాణ దినపత్రిక పేదల పక్షాన నిలుస్తూ ఆదరాభిమానాలు చురగొంటున్నది. పత్రిక మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తు ప్రజల ముంగిట నిలవాలని అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షిద్దాం.

ప్రజల పక్షం నవతెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

ఎంచుకుంటుంది. కార్మిక చట్టాల ఉల్లంఘన, కంపెనీల శ్రమదోపిడీపై రెగ్యులర్‌గా స్టోరీలు రాస్తునే కార్మిక పోరాటాలకు బాసటగా నిలుస్తోంది నవతెలంగాణ. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల వ్యాప్తంగా జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో సైతం పాఠకులకు అందుబాటులో పొద్దునే దర్శనమిస్తుంది నవతెలంగాణ. ప్రజల పక్షపాతిగా ప్రజల గొంతుకగా ప్రజల కోసం తప్ప ఏ పాలకులకు ప్రకటనల కోసం వారికి వంతపాడే ధోరణి నవతెలంగాణకు లేదు. నిష్పక్షపాతంగా ప్రజాధరణతో సాగుతున్న నవతెంగాణ 8వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక సంచికను పాఠకులు, ప్రకటన కర్తలు, శ్రేయోభిలాషులు, ప్రజలకు అందిస్తోంది.

హైదరాబాద్ రాజధానికి ఆనుకుని విస్తరించిన ఉమ్మడి మెదక్ జిల్లా పారిశ్రామిక, వ్యవసాయ, విద్యా, వైద్య, వాణిజ్య రంగాల్లో ఎంతో పురోగమిస్తోంది. వందల సంఖ్యలో ఫార్మా, కెమికల్, ఆటోమొబైల్ పరిశ్రమలు విస్తరించాయి. పొరుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది కార్మికులు ఉపాధి కోసం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో స్థిరపడుతున్నారు. పారిశ్రామికాభివృద్ధిలో ఉమ్మడి మెదక్ జిల్లా దూసుకుపోవడంతో రవాణా ఇతర అనుబంధ రంగాలు కూడా ఎంతో అభివృద్ధి చెందుతున్నాయి. పరిశ్రమలతో పాటు సాఫ్ట్‌వేర్ రంగంలో కూడా అనేక అంతర్జాతీయ, దేశీయ కంపెనీలు విస్తరిస్తున్నాయి. హైదరాబాద్ నుంచి ముంబై, నాందేడ్ వరకు రెండు జాతీయ రహదారులు విస్తరించాయి. వీటితో పాటు మూడు జిల్లాల్లోనూ రాష్ట్ర రహదారులు అభివృద్ధి చెందాయి. దీంతో సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంది. పెద్ద పెద్ద కంపెనీలు వెంచర్లు చేయడం, అపార్ట్‌మెంట్లు నిర్మించడంతో పట్టణీకరణ మరింత విస్తరిస్తోంది. మారుమూల ప్రాంతాల్లో సైతం రియల్ భూం ఊపందుకోవడంతో భూముల ధరలకు రెక్కలొచ్చాయి.సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వమే ఒక వెంచర్ వేసి ప్లాట్లను విక్రయించింది. మరో పక్క విద్యా వైద్య రంగాల్లోనూ ఉమ్మడి మెదక్ జిల్లాలో అభివృద్ధిని సాధిస్తోంది. సంగారెడ్డి, సిద్దిపేటతో పాటు మెదక్ జిల్లా కేంద్రాల్లోనూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఏర్పాటు అవ్వడంతో వైద్య సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయి. అసుపత్రుల్ని కూడా ఎంతో అభివృద్ధి పర్చడంతో స్థానికంగానే ప్రజలకు మెరుగైన అత్యాధునికవైద్యం అందుతోంది. మరో పక్క ప్రయివేట్ మెడికల్ కళాశాలలు కూడా విస్తరించడంతో ఉమ్మడి మెదక్ జిల్లా మెడికల్ హబ్‌గా మారింది. విద్యా పరంగా కూడా ఉన్నత విద్యా సంస్థలు ఏర్పడ్డాయి. ప్రభుత్వం పరిధిలో జాతీయ స్థాయి విద్యా సంస్థ అయిన ఐఐటీ హైదరాబాద్ కందిలో నెలకొల్పారు. పదుల సంఖ్యలో ఇంటర్నేషనల్ స్కూల్స్ నెలకొల్పారు. ప్రభుత్వ పరంగా కూడా గురుకుల,







ఇతర విద్యా సంస్థల్ని ఏర్పాటు చేసింది. ఇంజనీరింగ్, ఉద్యానవన, సాంకేతిక కళాశాలలున్నాయి. వ్యవసాయ రంగంలోనూ ఎంతో అభివృద్ధిని సాధించింది. కాళేశ్వరం ప్రాజెక్టుక అనుబంధంగా నిర్మించిన మల్లన్నసాగర్, రంగసాయక సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్లతో పాటు గౌరవెల్లి ఇతర ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందడంతో సిద్దిపేట జిల్లా సస్యశ్యామలమైంది. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో సింగూరు, మంజరీ జలాలను పంట పొలాలకు అందించేందుకు అనేక ఆనకట్టలు నిర్మించారు. నారాయణఖేడ్, జహీరాబాద్ లాంటి మెట్ట ప్రాంతాలకు సైతం సింగూరు జలాల్ని అందించేందుకు సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతలు నిర్మిస్తున్నారు. వేల సంఖ్యలో ఉన్న చెరువులు, కుంటల్ని ఆధునీకరించారు. రాజకీయ రంగంలోనూ ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎంతో విశిష్టత ఉంది. స్వరాష్ట్ర ఉద్యమం ఉవెత్తున ఎగిసిపడిన జిల్లాగా నిలిచింది. సీఎం కేసీఆర్, కీలక మంత్రి హరీశ్‌రావుతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి, మంత్రులుగా పనిచేసిన ముఖ్యమైన నాయకులు ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో ముఖ్య భూమిక వహిస్తున్నారు. సాంస్కృతిక, సాహిత్య పరంగానూ ఉమ్మడి మెదక్ ప్రసిద్ధిగాంచింది. అన్ని రంగాల్లో ఎన్నో విశిష్టతలు కల్గిన ఈ నేలలో వామపక్ష భావజాలం సైతం బలంగా ఉంది. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న కమ్యూనిస్టు పార్టీలు ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్నాయి. అంబేద్కరిజం, బహుజన వాదం సైతం ఇక్కడ బలంగానే వినిపిస్తోంది. అదే విధంగా ఇప్పటికీ భూస్వామ్య పెత్తందారి ఆధిపత్య ధోరణి కూడా కొనసాగుతుంది. విద్యా పరంగా ఎంతో ముందడుగు వేసిన ఈ ప్రాంతంలో ఇప్పటికీ మూఢ నమ్మకాలు, విశ్వాసాలు జడలు విప్పుతునే ఉన్నాయి. కుల వివక్ష సైతం కొనసాగుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించిన రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, భౌగోళిక అంశాలపై నవతెలంగాణ శాస్త్రీయ దృక్పథంతో ప్రజల పక్షాన నిలబడుతోంది. దోపిడి, పీడనకు గురవుతున్న వర్గాల గొంతుకై వినిపిస్తోంది.

వర్గ దృక్పథం వీడని నవతెలంగాణ పయణం

స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత నవతెలంగాణగా పేరు మార్చుకున్నప్పటికీ పూర్వం ప్రజాశక్తి కల్గి ఉన్న వర్గ దృక్పథంలోనే పయణిస్తోంది. అనేక ఆటుపోట్లు, అవరోధాలెదురైనా సరే ప్రజల సహాయ సహకారాలతో నిలదొక్కుకుంటూ ముందుకు సాగుతోంది. 8వ వార్షికోత్సవం జరుపుకుంటున్న వేళ ఈ ఏడాది కాలంలో ప్రజల పక్షాన అక్షరాలను ఆయుధాలుగా పేర్చి అనేక ఎజెండా సెటింగ్ కథనాలు, వార్తల్ని ప్రచురించింది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోని అన్ని మండల, పట్టణ కేంద్రాల్లోనూ విలేకర్ల వ్యవస్థ కల్గి ఉన్న నవతెలంగాణ నిత్యం అందించే ప్రతి వార్తలోనూ కంటెంట్ కే ప్రాధాన్యత ఇస్తుంది. పుంకానుపుంకాలుగా వ్యక్తుల ప్రాపగండ కోసం కాకుండా ప్రతి అక్షరాన్ని ప్రజల కోణంలో వార్తలను ఆవిష్కరించేందుకు ప్రయత్నిస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే ప్రచురించిన పలు కథనాలు చర్చనీయాంశమయ్యాయి. ఆయా వర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధమయ్యేలా పురికొల్పాయి. జరిగిన ప్రజా పోరాటాల వార్తల్ని ప్రజలకు చేరవేసేందుకు పతాక శీర్షలో ప్రచురిస్తోంది నవతెలంగాణ. మచ్చు కొన్ని వార్తల్ని పరిశీలిస్తే... ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు ప్రతి నెలా ఇవ్వాల్సిన మెస్, కాస్మోటిక్ ఛార్జీలను ప్రభుత్వం విడుదల చేయలేదు. 9 నెలల బిల్లులు రాకపోయే సరికి విద్యార్థులు అర్ధాకలితో బడిబాట కొనసాగిస్తున్న పరిస్థితిని నవతెలంగాణ గమనించి 'బువ్వకు పైసలియ్య రా..! అంటూ జనరల్ పేపర్‌లో కథనాన్ని ఇచ్చింది. ప్రభుత్వ ఉన్నతాధికారులు, మంత్రుల స్థాయిలో చర్చ జరిగి బిల్లుల విడుదలకు దోహదపడింది. ప్రయివేట్ స్కూల్స్, కళాశాలల కార్పొరేట్ ఫీజుల దోపిడి పేరిట స్టోరీ ఇచ్చింది. సామాజిక వర్గాలైన వృత్తిదారులకు ఉపాధి లేకుండా చేస్తున్న కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ విధానాల్ని పసిగట్టి క్షౌరవృత్తిపై రిలయన్స్ పంజా' అనే కథనం నాయిబ్రాహ్మణుల్లో చైనత్యం నింపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేసి రిలయన్స్ గోబ్యాక్ అంటూ నినదించేందుకు నవతెలంగాణ వార్త దోహదపడింది. మైల బట్టలుతికి ఇస్త్రీ చేసి శ్రమపడుతున్న రజకుల కష్టాలు, గురవుతున్న వివక్షతను వెలికి తీసేందుకు 'బండ చాకిరి' అనే పేరిట కథనం ఇచ్చింది. నాయిబ్రాహ్మణుల సెలూన్లు, రజకుల లాండ్రీ షాపులకు ప్రభుత్వం ఉచిత కరెంట్ ఇస్తుంది. ఆ పథకం కింద గుర్తించిన లబ్ధిదారులకు నెలకు రూ.36 వేల కరెంట్ బిల్లులు వస్తుంటే నవతెలంగాణ ఫీల్డ్‌కెళ్లి గమనించింది. ఆ సమస్యను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు 'ఉచిత కరెంట్ ఉత్తదే' అంటూ ఇచ్చిన కథనానికి తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం స్పందించింది. మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లడంతో ఉచిత కరెంట్ ఇస్తున్న స్లాబ్‌ను మార్చేందుకు ఆదేశాలు జారీ అయ్యాయి. పరిశ్రమలు నిబంధనలు ఉల్లంఘించి వెలజల్లుతున్న కాలుష్య కోరల్లో చిక్కి విలవిలలాడుతున్న ప్రజలు, విద్యార్థుల ఆర్తనాధాన్ని గమనించిన నవతెలంగాణ 'ఊపిరాడట్లేదు' అనే కథనాన్ని ఇచ్చింది. ఇళ్ల మధ్యనే కంపెనీల వ్యర్థాలు పోస్తున్న సమస్యలను వార్తలుగా ఇచ్చింది. కార్మిక వర్గం అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో కార్మిక సంఘాలు చేస్తున్న పోరాటాలకు తోడుగా నిలుస్తోంది నవతెలంగాణ. కార్మిక చట్టాల ఉల్లంఘన, శ్రమ దోపిడీ, అసౌకర్యాలపై వార్తలిచ్చింది. పస్తుల్లో మిషన్ భగీరథ కార్మికులు, రెండో ఎఎన్‌ఎంలతో వెట్టిచాకిరి, అంగన్‌వాడీలు, ఆశాలు, మున్సిపల్, గ్రామ పంచాయతీ, హమాలీ, ట్రాన్స్‌పోర్ట్, పారిశ్రామిక రంగ కార్మికుల సమస్యలపై అనేక కథనాలు, వార్తల్ని ఇస్తు వారి పోరాటాలకు బాసటగా నిలుస్తోంది నవతెలంగాణ. వ్యవసాయం రంగంలో వచ్చే సమస్యలపై రెగ్యులర్‌గా స్టోరీలు వచ్చాయి. కౌలు రైతులేదీ పరిహారం, అందని పంట నష్టపరిహారం, చెరుకు, పామాయిల్, పత్తి, వరి పంటల సాగు సమస్యలపై వార్తలొచ్చాయి. కల్లాల్లో కల్లోలం వంటి కథనాలు అధికారుల్ని కదిలించాయి. ఇళ్ల స్థలాల సమస్యపై వరుస కథనాలొచ్చాయి. జహీరాబాద్, పటాన్‌చెరు, అందోల్, సంగారెడ్డి, నారాయణఖేడ్, మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గ కేంద్రాలతో పాటు అనేక మండలాల్లోంచి స్టోరీలు, వార్తల్ని ప్రజల పక్షాన ఇచ్చింది నవతెలంగాణ. 8వ వార్షికోత్సవాన్ని పురష్కరించుకుని ఏడాది కాలంలో ఇచ్చిన స్టోరీలు, కథనాలు, వార్తల్ని సమీక్షించుకుని రాబోయే ఏడాది కాలంలో మరింత మెరుగైన పద్ధతిలో వార్తల్ని ప్రచురించేందుకు విలేకర్లు, సిబ్బంది కృషిని కొనసాగించనుంది.

ప్రశ్నించే గొంతుక నవతెలంగాణ

నవతెలంగాణ - మెదక్

పత్రికొక్కటి చాలు పది వేల సైన్యంభు అన్న మాటలను నిజం చేస్తూ నవతెలంగాణ దినపత్రిక ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా నిలుస్తోంది. ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించి కార్మిక, కర్షక, విద్యార్థి, ఉద్యోగ వర్గాల విజయాల్లో భాగస్వామ్యమైంది. ప్రజా వ్యతిరేక విధానాలు, కుల,మత దురహంకారాలతో పాటు ఆధిపత్య సంస్కృతులను ఎండకట్టడంలో నవతెలంగాణ పాత్ర మరువలేనిది. కష్ట జీవుల సమస్యలను అక్షర రూపంలో రాస్తున్న ఏకైక పత్రికగా పేరుగాంచింది నవతెలంగాణ. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రజా సమస్యలను వెలికితీస్తూ, వాటి పరిష్కారమే లక్ష్యంగా అనుదినం.. జనస్వరం అనే నినాదంతో ముందుకెళ్తూ ప్రజల మనసు గెలిచిన పత్రిక నవతెలంగాణ. నవతెలంగాణ దిన పత్రిక 8 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. 2015 లో ప్రారంభమైన నవతెలంగాణ పత్రిక ఎన్నో ఆటుపొట్లను అధిగమిస్తూ ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతుంది. ఎనిమిదేళ్లలో ఆర్థిక పరమైన సమస్యలు ఎదురైనా లక్ష్యం దిశగా అడుగులు వేసి సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను ప్రజల ముందుంచింది. ప్రభుత్వ తప్పిదాలను, అధికారుల అవినీతిని భయట పెడుతూ ప్రజా సమస్యల పై గళం విప్పుతుంది. నవతెలంగాణ ప్రజలకు, ప్రభుత్వానికి వారదులుగా నిలుస్తూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతూ పత్రికా రంగంలో తనదైన ముద్రను వేసుకుంది. కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిజాలను నిర్భయంగా రాస్తూ నిబద్ధతతో పని చేస్తుంది.

అంక్షారెడ్డి అదుర్స్

- ప్రజల సాధక బాధలపై ఆరా తీస్తున్న నర్సారెడ్డి కూతురు

నవతెలంగాణ- గజ్వేల్

వాకిట్లో ఊర్చున్న సమయంలోనే అంక్షారెడ్డి గ్రామాలకు చేరుకొని ప్రజల సాధక బాధలపై ఆరా తీస్తున్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కూతురు గత నాలుగైదు నెలలుగా గ్రామాల్లో ఉంటూ ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను, వారి వ్యక్తిగత ఆర్థిక పరిస్థితులను కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్నారు. దీంతో గ్రామాల్లో ప్రజలు అంక్షారెడ్డి అదుర్స్ అంటున్నారు. గ్రామీణ ప్రాంతంలో అప్పుడే నిద్ర లేస్తున్న గ్రామాలకు వెళ్లి ఇంటింటి కాంగ్రెస్ ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కొస్తే మహిళల కోసం తెచ్చే పథకాల గురించి వివరిస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం పనితీరును ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఏమైనా మీకు అందుతున్నాయా మీ బతుకులు మారాయా అంటూ ఆరా తీస్తున్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎంతమందికి వచ్చాయి. అవి పేదలకు అందాయా అంటూ మహిళలను వృద్ధులను దగ్గర కూర్చొని గ్రామీణ ప్రాంతంలో మాట్లాడుకునే అక్కాచెల్లెళ్ల





మాదిరిగా తల్లి కూతురుగా, అమ్మమ్మ తాతమ్మల వరుసలు కలిపి మాట్లాడడం అంక్షారెడ్డి అందర్నీ ఆకట్టుకుంటుంది. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కూతురు తన తండ్రి వెంట ఇంటింటి ప్రచారంలో పాల్గొంటూ మరోపక్క మహిళలను ,మహిళ వృద్ధులను మాటల ద్వారా దగ్గరవుతున్నారు. పార్టీలను విమర్శించకుండా ప్రస్తుత ప్రభుత్వం హయంలో ఆ ఇంటికి ఏమన్నా న్యాయం జరిగిందా ప్రభుత్వ పథకాలు అందాయా లేదా అనేది అడిగి తెలుసుకుంటున్నారు. 9 సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వంలో గజ్వేల్ నియోజకవర్గం లోని 177 గ్రామాల్లో ఆ గ్రామాలకు చేసిన అభివృద్ధిపై స్థానిక ప్రజలు అడిగి తెలుసుకుంటున్నారు. చెట్లు, భవనాలు ,రోడ్ల పక్కకు పెడితే నియోజకవర్గంలో ప్రజలకు ఏమైనా లాభం చేకూర్చిందా, ఇంటింటికి చదువుకున్న వారు ఎంతమంది ఉన్నారు. ఇంటిలో ఏమైనా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారా అని అడిగి తెలుసుకుంటున్నారు. చదువుకున్న వారు ఎంతమంది ఉన్నారు. ఈ సర్కారులో ఎవరికైనా ఉద్యోగం ఉపాధి లభించిన అనే విషయాలను ప్రతి ఇంటిలో క్షుణంగా అడిగి తెలుసుకోవడం వల్ల గ్రామస్తులు ఆమె మాటలు తూటాలుగా ఉన్నాయని చర్చించుకోవడం కనిపించింది.. 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యువ మహిళా సాధికారతను అమలు చేస్తామని చెప్తున్నారు. నిరుద్యోగ నిర్మూలన కోసమే వివరాలు సేకరించి కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ఉపాధి కల్పించేందుకు వీలు పడుతుందని సిద్దిపేట జిల్లా మహిళా యూత్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి అంటున్నారు. ఏది ఏమైనా యువ మహిళా నేత గ్రామాలను చుట్టేస్తూ అదుర్స్ అనిపిస్తుంది.

ప్రజా సమస్యలు వెలికి తీయడమే లక్ష్యం



నవ తెలంగాణ-గజ్వేల్

అట్టడుగు ప్రజా సమస్యలు వెలికి తీయడమే నవతెలంగాణ లక్ష్యం. ప్రజల పక్షాన నిలబడి వాస్తవాలను వెలికి తీస్తోంది. ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకొచ్చి పరిష్కారానికి మార్గం చూపుతోంది. అట్టడుగు వర్గాల వైపు నిలపడుతోంది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల దరికి చేర్చేందుకు తనవంతు కృషి చేస్తోంది. గజ్వేల్ నియోజకవర్గంలో నవతెలంగాణ దినపత్రిక కు మంచి ఆదరణ ఉంది. అన్ని వర్గాల ప్రజల సమస్యలను నవతెలంగాణ దినపత్రికలో నిత్యం ప్రచురిస్తున్నారు.

– పంగ మల్లేశం, గజ్వేల్ జెడ్పిటిసి

నిజాయితీకి మారుపేరు నవతెలంగాణ



సమాజంలో నిజాలను నిర్భయంగా రాస్తూ నిజాయితీకి మారుపేరుగా నిలిచింది నవతెలంగాణ దినపత్రిక. కార్మిక, కర్షకుల పక్షాన నిలిచి నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురిస్తున్నారు. ప్రభుత్వ తప్పులను, అధికారుల అవినీతిని వెలికి తీస్తూ ప్రజల పక్షాన నిలిచి కష్ట జీవుల సమస్యలను అక్షర రూపంలో తెలియజేస్తున్న నవతెలంగాణ పత్రికకు, పాత్రికేయులకు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

– కొరెంకెల మల్లేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మెదక్

పీడిత ప్రజల గొంతుక



నవతెలంగాణ జహీరాబాద్

నవ తెలంగాణ పత్రిక పీడిత ప్రజల గొంతుక. ఎక్కడైతే ప్రజలు అణగదొక్కబడుతారో అక్కడ నవ తెలంగాణ పత్రిక చేరుకొని వారి సమస్యలను వెలికి తీసి పరిష్కార మార్గం చూపుతోంది. పత్రిక చేస్తున్న కృషి అభినందనీయం. ఇకముందు కూడా ఇదే కృషిని కొనసాగించాలి. ఇంకెన్నో వార్షికోత్సవాలు జరుపుకోవాలి. అందరికీ శుభాకాంక్షలు.

– వై నరోత్తం, టీఆర్ఎస్ నాయకులు

అందరి నోట నవ తెలంగాణ మాట



నవతెలంగాణ జహీరాబాద్

నవతెలంగాణ పత్రికలో ప్రచురితమైన వార్తలు, వ్యాసాలు అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటాయి. ఈ పత్రికలోని వ్యాసాలు చదివిన వారు రాజకీయంగా ఎదుగుతారు. ఏ వేదికపైన అయినా అనర్గళంగా మాట్లాడగలుగుతారు. ఈ పత్రిక యజమాన్యం ఇంకా ఎన్నో వారోత్సవాలు జరుపుకోవాలి ఆకాంక్షించారు.

– ఏ.చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

పేదలు, కార్మికుల పక్షాన కృషి



కార్మికులు, పేద ప్రజల పక్షాన నిలబడి నవతెలంగాణ దిన పత్రిక నిరంతం కృషి చేస్తోంది. పాలకులు, ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తే ధైర్యంగా ప్రజల ముందుకు వాస్తవాలను తీసుకెళ్తుంది. రాజకీయంగా, అధికారికంగా ఎవరు ఎంత ఒత్తిళ్లకు గురిచేసిన తలోగ్గక ప్రజల వైపు నిలబడుతుంది. ప్రజా, కార్మిక సమస్యలను తెలుపుతూ అండగా నిల బడుతుంది. న్యాయ పోరాటాలకు మద్దతు తెలియజేస్తుంది. పాటకులకు ప్రతిరోజూ ఉదయం జాతీయ అంతర్జాతీయ, రాష్ట్ర, జిల్లా వార్తలకే పరిమితం కాకుండా సాహిత్యం, ఆరోగ్య సూత్రాలు, బిజినెస్, ప్రభుత్వ స్కీములు ప్రజలకు తెలియజేస్తుంది. మహిళల జీవిత చరిత్ర వంటివి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి అందిస్తుంది.

– నర్సమ్మ, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి, మెదక్

నవతెలంగాణ





నవతెలంగాణ

నవతెలంగాణ






కార్మిక పక్షపాతి



నవతెలంగాణ దినపత్రిక కార్మిక పక్షపాతిగా వార్తలు రాస్తుంది. కార్మిక వర్గం చేస్తున్న పోరాటాలకు బాసటగా నిలుస్తోంది. కార్మికులకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక కథనాలిస్తుంది. రోజువారిగా ఇస్తున్న ఆర్టికల్స్ ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలను సమగ్ర దృక్పథంతో విశ్లేషణ చేస్తుంది. పటాన్చెరు ప్రాంతంలో జరిగే కార్మిక పోరాటాల వార్తలకు ప్రాధాన్యతనిస్తోంది. కార్మిక చట్టాల ఉల్లంఘన, నాలుగు లేబర్ కోడ్ల ప్రమాదం వంటి విషయాలపై లోతైన విశ్లేషణ చేసి కథనాలు ఇస్తుంది. కార్మికులు పత్రికను చదవడం ద్వారా అనేక విషయాలు తెలుసుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఏంటో అర్థం చేసుకునేందుకు నవ తెలంగాణ పత్రిక ఎంతో దోహదపడుతుంది. – పాండురంగారెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు





అమరుల ఆశయాల సాధనే కాంగ్రెస్ విధానం





నవతెలంగాణ- గజ్వేల్

యువత భవితే కాంగ్రెస్ నినాదం, అమరవీరుల ఆశయ సాధన కాంగ్రెస్ విధానం తో గజ్వేల్ నియోజకవర్గం లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ప్రజల్లో నిత్యం ప్రచారం నిర్వహిస్తున్నారు. 18 సంవత్సరాల పైబడి చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లను అధికారంలోకి రాగానే అందజేస్తామని చెప్తున్నారు. పోలీసు ఆర్టీసీ ఉద్యోగుల పిల్లల కోసం వరంగల్ హైదరాబాదులో విద్యాలయం ఏర్పాటు చేసి ఆరో తరగతి నుండి పట్టభద్రుడు అయ్యే వరకు న్యాయమైన విద్యను అందించడం కాంగ్రెస్ విధానం అని ప్రజలకు వివరిస్తున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఈడబ్ల్యూఎస్ వర్గాల విద్యా ఫీజు రియంబర్స్ తో పాటు పాత బకాయిలు పూర్తిగా చెల్లిస్తామన్నారు పాలమూరు తెలంగాణ మహాత్మా గాంధీ శాతవాహన యూనివర్సిటీలు ఇంటర్నెట్ యూనివర్సిటీగా మార్చడంతో పాటు ఆదిలాబాద్ ,ఖమ్మం మెదక్ లో నూతన ఇంటర్మీడియట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. బాసరలో రాజీవ్ గాంధీ త్రిబుల్ ఐటీ మాదిరిగానే 4 నూతన త్రిబుల్ ఐటీలను ఏర్పాటు చే సి గ్రామీణ విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించడం కాంగ్రెస్ లక్ష్యమని ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు అన్ని మండల కేంద్రాల్లో క్రీడా ప్రాణంగాలను ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ హాయంలో నిరుద్యోగ రహిత రాష్ట్రం గా తెలంగాణ తీర్చిదిద్దేందుకు ఏఐసీసీ యువనేత రాహుల్ గాంధీ నేతృతంలో ఉద్యోగ నిర్మూలనకు కృషి చేస్తామని ఇంటింటి ప్రచారంలో పేర్కొంటున్నారు. తెలంగాణలో తొలి మల్లీ దశ ఉద్యమాల్లో ప్రాణాలర్పించిన యువతి యువకులకు ఉద్యమ వీరులుగా గుర్తించి వారి కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం అదేవిధంగా 25 వరకు గౌరవ పెన్షన్ అమలు చేస్తామన్నారు ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను ఎత్తివేయడంతో పాటు జూన్ రెండున వారికి తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వం గుర్తింపు కార్డు అందజేస్తుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో మొత్తం 177 గ్రామాలు ఉండగా అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ పత్రాలను పంపిణీ చేస్తున్నామని కార్యకర్తలు చెప్తున్నారు. గత ఆరు నెలలుగా గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతి ఇంటిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి కార్యక్రమాలు చేపట్టి పార్టీ బలోపేతానికి నడుము బిగించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలోపేతం అవుతుంది. నోటిఫికేషన్ వచ్చేనాటికి కాంగ్రెస్ పార్టీ మరింత ప్రజల్లో పలుకుబడి సంపాదించుకుంటుంది. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక చర్యలతో పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలను మహిళలకు వృద్ధులకు దగ్గరుండి వివరిస్తున్నారు. 2023 ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ను గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.



నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బూత్ కమిటీ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు ఆరు నెలలుగా గజ్వేల్ నియోజకవర్గం లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఏఐసిసి, పీసీసీ నేతలు గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అభినందిస్తున్నారు. శాసనసభ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి గ్రామాల్లో పర్యటిస్తూ అక్కడనే భోజనాలు చేసి నిద్రపోతున్నారు, పల్లె ప్రజలతోనే మమేకమై వారి ఇళ్లలోనే నిద్రపోతున్నారు. పార్టీలో గొడవలు ఎలా ఉన్నా ఆయన మాత్రం గత ఆరు నెలలుగా ఇంటింటా కాంగ్రెస్ పేరుట అన్ని గ్రామాలను చుట్టేస్తున్నారు. రాత్రి వేళలో ప్రజలు ఇండ్లలోనే భోజనాలు చేసి నిద్రపోతున్నారు. ఆయనతోపాటు ఆయన కూతురు సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకురాలు అంక్షారెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో మొత్తం తొమ్మిది మండలాలు ఉండగా ప్రతి మండలంలో మొదటి దశగా అన్ని మండలాలు చుట్టేశారు. మనోహరాబాద్ నుండి ప్రారంభమైన ఇంటింటికి కాంగ్రెస్ ఇప్పుడు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ఆయా మండలాల పార్టీ నాయకులు నర్సారెడ్డికి వెన్నంటుమిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఉదయం ఆరు గంటల ప్రారంభమై రాత్రి ఒంటిగంట వరకు ఇంటింటా కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రాత్రి ఒంటిగంటకు ప్రచారం ఎక్కడ ముగుస్తుందో అదే ఇంటిలో నర్సారెడ్డి నిద్రపోతున్నారు. దీంతో ప్రజల నుండి ఇంటింటా కాంగ్రెస్కు అపూర్వ స్పందన వస్తుంది. రాజకీయ పార్టీల్లో నాయకులు మధ్య మనస్పర్ధలు సహజమని పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ముందుకు వెళ్తున్నట్లు నర్సారెడ్డి వర్గాలు చెప్తున్నారు. గత ఆరు నెలలుగా నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తో పాటు పార్టీ పెద్దలు సూచించిన విధంగా నియోజకవర్గంలో ప్రచారాన్ని విస్తృతం చేశారు. ప్రతి మండలంలో వారం రోజులపాటు అక్కడే తిష్ట వేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే తొలి రెండవ ప్రచారం నియోజకవర్గంలో నర్సారెడ్డి పూర్తి చేశారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి సూచన మేరకు తో పాటు ఇటీవల పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు ఇంటింటి కాంగ్రెస్ కార్యక్రమంలో గజ్వేల్ లో పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకురాలు అంక్షారెడ్డి మాటలు గ్రామాల్లో మహిళా వృద్ధులను, మహిళలను ఆకర్షిస్తున్నాయి. ఆమె ప్రచారం పార్టీకి ఎంతో ఉపయోగపడుతుంది. తండ్రికి అండదండల అందిస్తూ ప్రచారంలో ముందుకు వెళ్తున్నారు. పార్టీ కార్యకర్తలు అంతా ప్రజల ఇండ్లలో భోజనాలు చేసి అక్కడ నిద్రిస్తున్నారు. ఉదయం లేచి ఆరు గంటలకే ప్రచారం ప్రారంభిస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను కర పత్రాలను ఇంటింటికి పంచుతూ ప్రజలకు వివరిస్తున్నారు. ఈ ప్రచారంలో శాసనసభ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి గ్రామాల్లో పర్యటిస్తూ అక్కడనే భోజనాలు చేసి నిద్రపోతున్నారు, పల్లె ప్రజలతోనే మమేకమై వారి ఇళ్లలోనే నిద్రపోతున్నారు. పార్టీలో గొడవలు ఎలా ఉన్నా ఆయన మాత్రం గత ఆరు నెలలుగా ఇంటింటా కాంగ్రెస్ పేరుట అన్ని గ్రామాలను చుట్టేస్తున్నారు. రాత్రి వేళలో ప్రజలు ఇండ్లలోనే భోజనాలు చేసి నిద్రపోతున్నారు. ఆయనతోపాటు ఆయన కూతురు సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకురాలు అంక్షారెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు.

గజ్వేల్ నియోజకవర్గం లో మొత్తం తొమ్మిది మండలాలు ఉండగా ప్రతి మండలంలో మొదటి దశగా అన్ని మండలాలు చుట్టేశారు. మనోహరాబాద్ నుండి ప్రారంభమైన ఇంటింటికి కాంగ్రెస్ ఇప్పుడు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ఆయా మండలాల పార్టీ నాయకులు నర్సారెడ్డికి వెన్నంటుమిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఉదయం ఆరు గంటల ప్రారంభమై రాత్రి ఒంటిగంట వరకు ఇంటింటా కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రాత్రి ఒంటిగంటకు ప్రచారం ఎక్కడ ముగుస్తుందో అదే ఇంటిలో నర్సారెడ్డి నిద్రపోతున్నారు. దీంతో ప్రజల నుండి ఇంటింటా కాంగ్రెస్కు అపూర్వ స్పందన వస్తుంది. రాజకీయ పార్టీల్లో నాయకులు మధ్య మనస్పర్ధలు సహజమని పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ముందుకు వెళ్తున్నట్లు నర్సారెడ్డి వర్గాలు చెప్తున్నారు. గత ఆరు నెలలుగా నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తో పాటు పార్టీ పెద్దలు సూచించిన విధంగా నియోజకవర్గంలో ప్రచారాన్ని విస్తృతం చేశారు. ప్రతి మండలంలో వారం రోజులపాటు అక్కడే తిష్ట వేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే తొలి రెండవ ప్రచారం నియోజకవర్గంలో నర్సారెడ్డి పూర్తి చేశారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి సూచన మేరకు తో పాటు ఇటీవల పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు ఇంటింటి కాంగ్రెస్ కార్యక్రమంలో గజ్వేల్ లో పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకురాలు అంక్షారెడ్డి మాటలు గ్రామాల్లో మహిళా వృద్ధులను, మహిళలను ఆకర్షిస్తున్నాయి. ఆమె ప్రచారం పార్టీకి ఎంతో ఉపయోగపడుతుంది. తండ్రికి అండదండల అందిస్తూ ప్రచారంలో ముందుకు వెళ్తున్నారు. పార్టీ కార్యకర్తలు అంతా ప్రజల ఇండ్లలో భోజనాలు చేసి అక్కడ నిద్రిస్తున్నారు. ఉదయం లేచి ఆరు గంటలకే ప్రచారం ప్రారంభిస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను కర పత్రాలను ఇంటింటికి పంచుతూ ప్రజలకు వివరిస్తున్నారు.



నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయం



నవతెలంగాణ-పుల్కల్

గ్రామాల్లో నివసిస్తున్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని జెడ్పీచైర్‌పర్సన్ మంజూ శ్రీ జయపాల్‌రెడ్డి అన్నారు. పుల్కల్ మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి బుధవారం ఆమె భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇలాంటి ఆరోగ్య ఉపకేంద్రాలను ప్రతీ గ్రామంలో నిర్మించి నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపిస్తున్నారన్నారు. ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నూతన భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే.. సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్‌చారీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం శివలక్ష్మి, వైద్యాధికారి డాక్టర్ సాయి కిరణ్, ఏఎన్ఎం వసంత జ్యోతి, పుల్కల్ తహసీల్దార్ భాస్కర్ కుమార్, ఆర్ఐ మహాదేవ్, ఐకెపి అకౌంటెంట్ కల్పన, లావణ్య, బీఆర్ఎస్ నాయకులు రాజారాం, దుర్గయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా ప్రజలకు మంత్రి హరీశ్‌రావు రక్షా బంధన్ పర్వదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రక్షాబంధన్ అని అన్నారు. అనుబంధాన్ని, ఆప్యాయత కలగలిసిన ఈ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గం అన్నింటిలో ఆదర్శంగా నిలుస్తున్నదని, ప్లాస్టిక్ నిర్మూలించే దిశగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని అది సందర్భం ఏదైనా కొత్తదనానికి స్ఫూర్తిగా నిలుస్తున్నదన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్లాస్టిక్‌తో తయారు చేసే రాఖీలు కాకుండా సహజ సిద్ధంగా ఉండే ఆకులు, పువ్వులతో ఈ ఏటా నుండే తమ్ముళ్లకు అన్నయ్యలకు 'ఏకో ఫ్రెండ్లీ రాఖీ' కట్టాలనే కార్యక్రమం కు శ్రీకారం చుట్టాలని అన్నారు.



కొమురవెల్లి కమాన్ వద్ద రైల్వే స్టేషన్ ఏర్పాటు

స్టేషన్ ఏర్పాటుకు టెండర్లు పూర్తి

దక్షిణ మధ్య డివిజన్ రైల్వే మేనేజర్ లోకేష్ వైష్ణవ్

నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి కమాన్ రాజీవ్ రహదారి వద్ద రైల్వే స్టేషన్ ఏర్పాటుకు టెండర్లు పూర్తయ్యాయని.. త్వరలోనే పనులు పనులు ప్రారంభించబడతాయని దక్షిణ మధ్య హైదరాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ లోకేష్ వైష్ణవ్ తెలిపారు. అనంతరం రైల్వే అధికారులతో కలిసి కొమరవెల్లి మల్లన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లోకేష్ వైష్ణవ్ మాట్లాడుతూ.. మనోహరాబాద్ కొత్తపల్లి రైల్వే లైన్ సుమారు మూడు సంవత్సరాల్లో పనులు పూర్తి చేస్తామన్నారు. కొమురవెల్లి రాజీవ్ రహదారి వద్ద హల్ట్ స్టేషన్ ఏర్పాటు కు ప్రతిపాదనలు పూర్తిచేసి టెండర్లకు పిలిచామన్నారు. త్వరలోనే పలు రాష్ట్రల నుండి కొమురవెల్లికి వచ్చే భక్తులకు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే గజ్వేల్‌లో రేక్ పాయింట్ ఉందని, సిద్దిపేట, సిరిసిల్లలో కూడా రేక్ పాయింట్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రేక్ పాయి ంట్ ఏర్పాటయితే ఈ ప్రాంతంలో పండించే వరి, మొక్కజొన్న పంటల ఎగుమతులకు అనుకూలత ఏర్పడుతుందని, ఈ ప్రాంతా రైతులకు కావలసిన ఎరువులు వగైరా దిగుమతులకు సౌలభ్యం కలగడంతో పాటు రవాణా సౌకర్యం మెరుగవుతుందని చెప్పారు. వచ్చే మూడు నెలల్లో సిద్దిపేట వరకు రైల్వే పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వైరాగ్యం అంజయ్య, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు

కూటికోసం వెళ్లి.. శవమై తేలి

- బోరు మోటార్ తీస్తుండగా మంజీరా నదిలో యువ రైతు గల్లంతు
- సంగాయిపేట శివారులో ఘటన



నవతెలంగాణ-కొల్చారం

పొట్టకూటి కోసం బోర్ మోటార్ రిపేర్ చేయడానికి వెళ్లిన ఓ యువ రైతు మంజీరా నదిలో గల్లంతై చివరికి శవమై తేలాడు. ఈ ఘటన కొల్చారం మండలం సంగాయిపేట శివారులోని ఎత్తిపోతల పథకం సమీపంలో బుధవారం జరిగింది. మృతుడి కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎండబెట్ల మల్లేశం గౌడ్ బోరు మోటార్ మరమ్మత్తుల కోసం మంజీరా నదిలో నుంచి బయటకు తీసేందుకు మంగళి గోపాల్(45) వెళ్లాడు. మంజీర ఎత్తిపోతల పథకం వద్ద ఉన్న తన లిఫ్ట్ వద్ద బోరు మోటర్‌ను మంజీరా నదిలో నుంచి బయటకు తీస్తుండగా.. ప్రమాదవశాత్తు గోపాల్ కాలుజారి నదిలో పడి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చెందిన గజ ఈతగాళ్లతో ఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టగా.. మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చి పంచనామా నిర్వహించారు. మృతునికి భార్య లక్ష్మి, ఇద్దరు కూతుర్లు సౌజన్య, సంధ్య ఉన్నారు.

రాఖీ రక్షణ కవచం చిత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-సిద్దిపేట

రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని బుధవారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో రాఖీ రక్షణ కవచం చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ మానవాళికి రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాఖీ పౌర్ణమి అక్కాచెల్లెళ్ల, అన్నాతమ్ముళ్ల ఆత్మీయ ఆప్యాయతా బంధానికి రక్షణ కవచం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు సహీంరుస్తుం తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని రెడ్యానాయక్‌తాండాకు చెందిన ధరావత్ శిల్ప అనే ఇంజనీరింగ్ విద్యార్థికి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రూ.30 వేల ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా శిల్ప మాట్లాడుతూ.. డిప్లమా పూర్తి చేసి.. ఇంజనీరింగ్ చదువుకునేందుకు డబ్బు లేకపోవడంతో ఇంటి దగ్గరే ఉంటున్నానని.. ఈ విషయాన్ని తమ తాండా వాళ్ల బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మంద యాదగిరి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించి తన ఇంజనీరింగ్ చదువుకుల కోసం రూ.30 వేల ఆర్థిక సాయం చేశారన్నారు. తన చదువుకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకరించిన మంద యాదగిరిలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

రేపటి మహాధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నంగునూరు

గత పదేండ్ల నుంచి విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, సమస్యల పరిష్కారానికి ఉద్యమమే ఏకైక మార్గమని.. ఈ మేరకు రేపు(శుక్రవారం) హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. కనకయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు. జులై 1 నుండి మధ్యంతర భృతి ని ప్రకటించి పీఆర్సీ కమిటీని నియమించాలన్నారు. ప్రమోషన్లు బదిలీలు వెంటనే చేపట్టాలని,317 జీవో బాధితుల సమస్యలు పరిష్కరించాలన్నారు. పండితులకు ,పీఈటీలకు ప్రమోషన్లు ఇవ్వా లని మూడు డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 13 వేలకు పైగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని, ప్రతి నెల మొదటి రోజునే జీతాలు వేయాలన్నారు. పెండింగులో ఉన్న జీపీఎఫ్ ఋణాలు, పార్ట్ ఫైనల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

తోబుట్టువుల బాంధవ్యానికి ప్రతీక రక్షా బంధన్

- అనాధిగా వస్తున్న ఆచారం
- నేటి రోజుల్లో రాఖీ పండుగ అవశ్యకమే..

నవతెలంగాణ-బెజ్జంకి

సోదర సోదరీమణుల బాంధవ్యం కలకాలం నిలవాలని అత్యంత పవిత్రంగా జరుపుకునేది రాఖీ పండుగ. సోదరికి అండగా సోదరుడు జీవితాంతం తోడుగా ఉంటామని భరోసా ఇచ్చే పండుగ రక్షా బంధన్. ఈ పండుగను రాఖీ, రాఖీ పౌర్ణమి అని కూడా అంటారు. అనాధిగా ఆచారంగా వస్తున్న రాఖీ పౌర్ణమి పండుగ నేడు ప్రత్యేక అవశ్యకతను సంతరించుకుంది.

మానవతా విలువలు మంటగలుస్తున్న నేటి రోజుల్లో.. అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ప్రేమకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వంటి పండుగలు జరుపుకోవాల్సిన అవశ్యకత, అవసరం ఎంతైనా ఉన్నది. సోదర సోదరీమణుల మధ్య ఉండే అనుబంధానికి, ప్రేమానురాగాలకు అద్దం పట్టే ఈ రాఖీ పండుగ.. మానవ సంబంధాల మెరుగుదలకు, విచక్షణకు ఈ పండుగ దోహదం చేస్తుంది. రాఖీ పండుగను రక్తం పంచుకుని పుట్టిన సోదర సోదరీమణుల మధ్య జరుపుకోవాలని ఏమి లేదు.ఏ బంధుత్వం ఉన్నా లేకపోయినా సోదరుడు,సోదరి అన్న భావన ఉన్న ప్రతి ఒక్కరూ రక్షాబంధనాన్ని కట్టి వారి క్షేమాన్ని కోరుకోవచ్చు. ఆత్మీయుల మధ్య అనుబంధాలకు,ఐకమత్యానికి,పరస్పర సహకారానికి చిహ్నంగా రక్షాబంధనం నిలుస్తుంది.మండల కేంద్రంలో రాఖీ విక్రయ కేంద్రాలు ఆడపడచులతో కిటకిటలాడాయి.

రాఖీ పౌర్ణమి ఆచారానికి ఈ కథే మూలం..

పూర్వం దేవతలు రాక్షసులకు మధ్య సుదీర్ఘంగా యుద్ధం సాగడంతో యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు, తన పరివారమంతటినీ కూడగట్టుకుని అమరావతిలో తలదా చుకున్నాడని, భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచించి రాక్షసరాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకుని భర్త దేవేంద్రుడికి యుద్ధం చేయాలనే ఉత్సాహాన్ని కల్పించి ముందుకు పంపుతుంది. అయితే సరిగ్గా ఆ రోజే శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనా రాయణులను అత్యంత భక్తితో పూజించి 'రక్ష'ను దేవేంద్రుడు చేతికి కడుతుంది. ఇక దేవతలందరూ కూడా ఆ రక్షలను ఇంద్రుడి చేతికి కట్టి యుద్ధానికి పంపిస్తారు. అలా వెళ్ళిన ఇంద్రుడు యుద్ధంలో గెలిచి తిరిగి త్రిలోకాధిపత్యాన్ని సంపాదిస్తాడు.ఆ విధంగా ప్రారంభమైంది రక్షాబంధనం.ఆనాడు ప్రారంభమైన రక్షాబంధనమే ఇప్పటివరకు ప్రతి యేటా సోదరిసోదరుల ఆత్మీయతకు అద్దం పడుతుంది రాఖీ పౌర్ణమి పండుగ.



అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎంతో గొప్పనైనది



మానవాళి చరిత్రలో ఒక కుటుంబంలో పుట్టిన ఆడపిల్లలకు చిన్ననాటి నుంచి వెన్నంటే ఉండి.. పెళ్లి చెసి మెట్టినింటికి సాగనం పేనాటికి అన్నాచెల్లెళ్ల అనుబంధం తెలిసివస్తుంది. అన్నాచెల్లెళ్ళ అనుబంధం ఎంతో గొప్పనైనది. రక్తం పంచుకుపుట్టిన అన్నాదమ్ముల్లకు తోబుట్టువులు ప్రతోయేటా బాధ్యతగా గౌరవించడం జీవితంలో మరుపురాని రోజు. అన్నదమ్ముల క్షేమం కొరే తోబుట్టువులు ఉన్నంత కా లం అనుబంధం ఎప్పటికీ ఆనందంగా విరాజిల్లుతుంటుంది.

-బోనగిరి జ్యోతి,లక్ష్మీపూర్,బెజ్జంకి



అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ

పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

ఎమ్మెల్యే, కార్పొరేటర్‌కు రాఖీ కట్టిన విద్యార్థినులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగను జరుపు కుంటామని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. రాఖీ పండు గను పురస్కరించుకుని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో త్రివేణి పాఠశాలల ఏవో సతీష్ ఆధ్వర్యంలో విద్యార్థినులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎంఈఓ పిపి రాథోడ్, ఇతర అధికారులకు బుధవారం రాఖీ కట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.



రాఖీలు కట్టి.. ఏఎన్ఎంల నిరసన

నవతెలంగాణ-సంగారెడ్డి

గత 15 రోజులుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సెకండ్ ఏఎన్ఎంలు నిరవధిక సమ్మె చేస్తున్న విషయం విధితమే. సమ్మెలో భాగంగా బుధ వారం సంగారెడ్డి పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి, డీఎంఎంహెచ్ఓ అధికారి గాయత్రీ దేవికి రాఖీ కట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ.. ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయా లని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూని యన్ జిల్లా అధ్యక్షులు శ్యామల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లలిత, ఉమా, బాలమని, లలిత, శశికళ, జోహారా బేగం,సుజాత, జగదేవి, మానెమ్మ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

- మెడికల్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ-సంగారెడ్డి

కాంట్రాక్ట్ ఏఎన్ఎం ల సమస్యలు పరిష్కరించాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏఎన్ఎంల నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం సీఐటీయూఆధ్వర్యంలో స్థానిక డిఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ.. గత 14 రోజుల నుంచి సమ్మె నిర్వహిస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదని మండిపడ్డారు. రెండుసార్లు యూనియన్లతో చర్చలు జరిపినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని వీడడం లేదన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలన్నారు. కానీ రాత పరీక్ష ద్వారానే రిక్రూట్మెంట్ చేస్తామనడం సరికాదన్నారు. నోటిఫికేషన్‌లో ముందుగా 1520 పోస్టులు ప్రకటించి.. యూనియన్లతో చర్చల అనంతరం 400 పైచిలుకు పోస్టులను ప్రభుత్వం పెంచిందన్నారు. గతంలో లేని పోస్టులు చర్చల అనంతరం ఎలా పెరిగాయన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జనాభా ప్రాతిపదికన, సబ్ సెంటర్ ప్రాతిపదికన లెక్కలు తీస్తే ఏఎన్ఎం పోస్టులు పెరగడానికి అవకాశాలు విస్తృతంగా ఉన్నా యన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న ఏఎన్ఎం లందరినీ రెగ్యులర్ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా రాత పరీక్ష ద్వారానే పోస్టుల్ని నింపుతామని కూర్చో వడం మూలంగా రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిలో గత 20 ఏండ్లుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలు నష్టపోతారన్నారు. రాత పరీక్షలో కొత్తగా వచ్చిన విద్యార్థులతో పోటీపడితే.. వారికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఇదే వైద్య ఆరోగ్యశాఖలో గతంలో పారామెడికల్ సిబ్బందిని, మెడకల్ ఆఫీసర్లను, ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేసనప్పటికీ ఏఎన్ఎంల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి ఎందుకు అవలంబిస్తున్నదన్నారు. ప్రభుత్వం మొండిగా ఉండకుండా కాంట్రాక్ట్ ఏఎన్ఎం అందరిని రెగ్యులర్ చేయాలని, లేని పక్షంలో సమ్మె ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సాయిలు, యాదగిరి, రాజు, యాదగిరి, రమేష్ , సంగీత మాధవి, సంపూర్ణ, శ్యామల, కళ్యాణి ,జయ ,రాధా, సరళ, మానెమ్మ ,జానకి, స్వరూపం తదితరులు పాల్గొన్నారు.



సెప్టెంబర్ 1నుంచి7 వరకు దేశవ్యాప్త ఉద్యమం





నవతెలంగాణ-సంగారెడ్డి, నారాయణఖేడ్ రూరల్

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 1 నుండి 7వ తారీఖు వరకు దేశవ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్టు పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు. బుధవారం సంగారెడ్డిలోని కేవలం కిషన్ భవన్‌లో నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశంలో జయరాజు, నారాయణఖేడ్‌లోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహిం చిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాణిక్‌లు మాట్లాడుతూ.. బీజేపీ మోడీ ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచి.. పేదల నడ్డి విరుస్తున్నద న్నారు. పేదల సంక్షేమాన్ని మరిచి పెట్టుబడిదారి వర్గాలకు మేలు చేకూరు స్తున్నదని విమర్శించారు. దేశంలో ఉద్యోగా లేక నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధి పథకానికి కేటాయింపులు కుదించడంతో కూలీల బతుకులు ఆగమయ్యాయన్నారు. కుల, మత ఘర్షణలు తాండవి స్తున్నాయన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఒక వైపు పేదలపై భారాలు వేస్తూ.. ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తూ మరోవైపు కార్పొరేట్లు, పెట్టుబడి దారులకు లక్షల కోట్ల రూపాయలను రాయితీ ఇస్తునద న్నారు. రాష్ట్రా ల హక్కులను హరిసున్నారన్నారు. నేటికి అనేక మంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నా రన్నారు. 2014లో ఉన్న నిత్యావసర ధరలకు నేటి ధరలకు 50 నుంచి 200 శాతం వరకు ధరలు పెరిగాయన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామిక హక్కులను కాపాడేందుకు ప్రతీ ఒక్కరూ కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుండి 7 వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసనలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో సంగారెడ్డిలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, కే.రాజయ్య, ఏ.మానిక్, జి. సాయిలు, నరసిం హారెడ్డి, నర్సింహులు, ప్రవీణ్, విద్యాసాగర్, చిరంజీవి, నాగే శ్వర్ రావు, అశోక్, రాజయ్య కృష్ణ, బాబురావు, ఖేడ్‌లో ఏరియా కమిటీ కార్యదర్శి చిరంజీవి, నాయకులు కొటారి నర్సి ంలు, అరుణ్, రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



గీతంలో ఘనంగా ఓనం

నవతెలంగాణ-పటాన్‌చెరు

కేరళలో అత్యంత గౌరవప్రదంగా జరుపుకునే పంటల పండుగ 'ఓనం'ను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రుద్రారంలో బుధవారం ఘనంగా నిర్వహిం చారు. 'సింఫనీ ఆఫ్ హార్మోనీ' (భిన్న సమూహాల సామరస్యం) ఇతివృత్తంగా ఈ ఏడాది ఓనంను నిర్వహిస్తున్న విషయం విధితమే. సంప్రదాయ దుస్తులు ధరించి, ధవళ వర్ణంలో మెరిసిపోతున్న గీతం విద్యార్థులు, మనదేశం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఓనం ఉత్సవాలను జరుపుకున్నారు. శివాజీ ఆడిటోరియం ముందున్న హాలులో పరిచిన తివాచీలని సంప్రదాయ దుస్తుల్లో కలియ తిరుగుతూ, వివిధ రకాల వంటకాలను సిద్ధం చేసి ఓనం పండుగ రుచులను ఆస్వాదించారు. చివరగా, శివాజీ ఆడిటోరియంలో పలుసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సెప్టెంబర్ 11 నుంచి అంగన్వాడీల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-మెదక్

సెప్టెంబర్ 11 నుంచి అంగన్వాడి కేంద్రాలు బంద్ చేసి నిరవధిక సమ్మె చేస్తున్నట్టు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అన్నపూర్ణ, కే.నర్సమ్మ పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐసీడీఎస్ పీడీ బ్రహ్మాజీకి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంగ న్వాడీ ఉద్యోగులకు వేతనాలు పెంచకుండా అధిక పనులు చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిపార్ట్‌మెంట్ కమిషనర్‌తో, మంత్రి సత్యవతి రాథోడ్‌తో అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు అన్యాయం చేసిందన్నారు. రిటైర్‌మెంట్ వయసుని 61 నుండి 65 కి పెంచడం అన్యాయన్నారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ం టీచర్లకు 5 లక్షలు, హెల్పర్స్ కు 3 లక్షలు ఇవ్వాలని కోరితే 1 లక్ష మాత్రమే కేటాయించడం సరైన నిర్ణయం కాదన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరా రు. ఏళ్ల తరబడి పని చేసిన ఇప్పటివరకు ఖర్చులు ఇవ్వకపోవడం అంగన్వాడీ ఉద్యోగులకు అన్యాయం చేయడమే అన్నారు. పీఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని, ఐసీడీఎస్ కు సంబంధం లేని పనులను చేయించకూడదని, ఆరోగ్య లక్ష్మి బిల్లులను పెంచాలని, అంగన్వాడి ఉద్యోగులకు నష్టం చేసే 8,60,14 నంబర్స్ జీఓ లను రద్దు చేయాలని కోరారు. సెప్టెంబర్ 11 నుండి జరిగే రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో జిల్లాలోని టీచర్స్, హెల్పర్స్, మిని టీచర్స్ అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫరీద, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



కొల్లూరులో నిషేధిత డ్రగ్స్ పట్టివేత





నవతెలంగాణ-రామచంద్రాపురం

కొల్లూరు నుంచి హైదరాబాద్ నగరానికి బాడీ బిల్డింగ్ కోసం నిషేధించబడిన ఇంజక్షన్లు, నిషేధించబడిన మాత్రల రవాణాను తెల్లాపూర్ మున్సిపాల్టీలోని కొల్లూరు పోలీసులు, ఎస్‌ఓటి మాదాపూర్ యాంటీ డ్రగ్ స్క్వాడ్ సంయుక్తంగా అడ్డుకున్నారు.. హైదరాబాద్ నగరానికి చెందిన ఇద్దరు డ్రగ్ సప్లయర్‌లను పట్టుకుని.. పెద్ద మొత్తంలో ఇంజెక్షన్‌లు, టాబ్లెట్‌లు, 1 మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.10 లక్షల వరకు ఉంటుందని సంబంధిత అధికారులు తెలిపారు. కాగా రామ చంద్రాపురం పోలీస్ స్టేషన్‌లో హైదరాబాద్ డ్రగ్స్ కంట్రోల్ అసిస్టెంట్ కమిషనర్ రాజ మౌళి, కొల్లూరు సీఐ సంజయ్ కుమార్‌లతో కలిసి మియాపూర్ ఏసీపీ నరసింహారావు విల కరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. హైదరా బాద్‌లోని సిటీ చాంద్రాయణగుట్టకు చెందిన అహ్మద్ బిన్ అబ్దుల్ ఖాదర్ ఏడాది నుంచి ఫిట్‌నెస్ క్లబ్ (జిమ్)ను నిర్వహి స్తున్నాడు. అయితే అందులోని సంపాదన లేకపోవడంతో.. నిషేధిత ఇంజెక్షన్లు, ట్యాబ్లెట్లను విక్రయించాలనుకున్నాడు. తద్వారా వినియోగదారులను సులువుగా ఆకర్షించేలా అధిక ధరలకు విక్రయించి లాభాలు పొందాలను పథకం రచించాడు. తనకు తెలిసిన దగ్గరి నుంచి నిషేధించబడిన ఇంజెక్షన్లు, టాబ్లెట్‌లను ప్రతీ బాటిల్‌కు రూ.300 కొను గోలు చేసి.. వాటిని రూ.1000 నుండి 1400 వరకు విక్రయించాలనున్నాడు. ఈ నేపథ్యంలో స్థాని కంగా ఉండే మరో వ్యక్తి మహ మ్మద్ ఇబ్రహీంతో కలిసి రవాణా చేయాలనుకోగా.. కొ ల్లూరు పోలీసులు స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్‌ఓటి), మా దాపూర్ జోన్, యాంటీ డ్రగ్ టీమ్‌లు సంయుక్తంగా నింది తులను పట్టు కున్నారు. విచారణలో ఖాదర్ తాను నేరం చేసి నట్టు స్వచ్ఛందంగా అంగీ కరించాడని అధికారులు తెలిపారు. డ్రగ్స్‌ను చాంద్రాయణగుట్టలోని తన జిమ్‌లో ఉంచి నట్టు చెప్పగా.. జిమ్‌కు వెళ్లి మెటీరియల్‌ను స్వాధీనం చేసు కున్నామన్నారు. ఇలాంటి నిషేధిత డ్రగ్స్‌ను ఎవరైనా అమ్మి న, వాడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఏసీపీ చెప్పారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 24 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా ధర్నా చేస్తున్న డీఎడ్, బీఎడ్ అభ్యర్థులపై పోలీసులు లాఠీఛార్జి చేసి అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ.. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి మాట్లా డుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 వేల టీచర్ పోస్టులు తెలుగు మీడియం పాఠశాలలో, మరో 20 వేల పోస్టులు ఇంగ్లీషు మీడియం పాఠశాలలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే ప్రభుత్వం కేవలం 5089 పోస్టులను మా త్రమే ఖాళీగా ఉన్నాయని డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తామని ప్రకటించడం నిరుద్యోగ విద్యార్థి, యువకులను మరొకసారి మోసం చేయడమేనన్నారు. ఇప్పటికే పేద విద్యార్థులు అప్పులు చేసి ప్రయివేటు కోచింగ్ సెంటర్లలో కోచింగ్‌లు తీసుకొని.. నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని అలాంటి వారికి ఇది తీవ్ర అన్యాయమే అన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో 13500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారున్నారు. కానీ అన్ని పోస్టులను క్రమేణా కుదించి కేవలం 5089 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం వారిని మోసం చేయడమే తప్పా.. మరొకటి కాదన్నారు. సీఎం ఇచ్చిన హామీల అమలు కోసం అడిగితే.. పోలీసులతో లాఠీచార్జీ చేయడం సరికాదన్నారు. రక్తం వచ్చేలా అభ్యర్థులను కొట్టారని.. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అలాగే 300 మందిని అరెస్ట్ చేసి గోషామహల్‌కు తరలించారని.. బంగారు తెలంగాణలో ఉద్యోగాల కోసం లాఠీ దెబ్బలు తినాల్సిన పరిస్థితి వస్తుందని విద్యార్థులు ఏనాడు అనుకోలేదన్నారు. లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని.. దానికి కారణమైన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్య దర్శి రమేష్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు రమ్య జిల్లా ఉపాధ్యక్షుడు రజినీకాంత్ సహాయ కార్యదర్శి సాక్షి నాయకులు రవి, మధు,రాజేష్, రాకేష్,రజిత, పూజ, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

దేశ రైతాంగానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రైతుసంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు కూరాకుల రాజయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఈ తొమ్మి దేండ్ల కాలంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి.. అనేక రైతు వ్యతిరేక చట్టాలను చేస్తున్నదన్నారు. పండించిన అన్ని రకాల పంట లకు స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం పెట్టుబడితో పాటు 50 శాతం అదనంగా కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. విద్యుత్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. దేశంలో ఉన్న బడా కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల మొండి రుణాలను మాఫీ చేస్తున్నారని.. కానీ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రైతుల రుణాలన్నింటినీ ఏకకాలంలో ఎందుకు మాఫీ చేయడం లేదన్నారు. కేరళ రాష్ట్రం తరహా రుణ విమోచన చట్టం చేయాలన్నారు. అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. రైతాంగ ఉద్యమంలో మరణించిన 750 రైతు కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా తనయుడు కారుతో రైతులను గుద్ది చంపారని.. ఈ ప్రమాదంలో మరణించిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కూరాకుల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బి. యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకే కార్డన్ సెర్చ్



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రమాదాల నివారణకే కార్డన్ సర్చ్ నిర్వహించడం జరుగుతుందని డీఎస్పీ వి.రఘు అన్నారు. బుధవారం ఉదయం పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించామని.. ఎలాంటి ధృవపత్రాలు లేని ఎనిమిది వాహనాలను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న లక్ష్యంతో ఈ సెర్చ్‌ను నిర్వహించామన్నారు. అనుమతి లేని వాహనాలతో పాటు వివిధ రకాల నేరాల్లో పాల్పడిన వారిని పట్టుకోవడానికి ఈ సెర్చ్ ఉపయోగపడుతుందన్నారు. ఎలాంటి గుర్తింపు కార్డులు లేని వారికి, ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి ఇండ్లను అద్దెకు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు. వార్డుల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే వెంటనే 100 నెంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ సీఐలు వెంకటేష్, ఎస్సై శ్రీకాంత్ ,ప్రసాద్ రావు లతోపాటు డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



దత్తాచల క్షేత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని మధుర గ్రామ శివారులో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దత్తాచల క్షేత్రాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దౌల్తాబాద్(కాసాల) తెలంగాణ తల్లి విగ్రహానికి అంబేద్కర్ విగ్రహానికి కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి మాట్లాడారు. నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని అదే ప్రజాదారణతో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు ఆశీస్సులతో టీఆర్ఎస్ బీ-ఫాం మీదనే హ్యాట్రిక్ విక్టరీ కొట్టనున్నట్టు ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు, కార్యకర్తలు మద్దతు తనకున్నదని ఆందోళన చెందొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆంజనేయులు, ఎంపీపీ వావిలాల నర్సింలు, మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ దుర్గారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు శేఖర్ గౌడ్, బుచ్చిరెడ్డి, యూత్ అధ్యక్షులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



తన్వీర్‌కు రాఖీ కట్టిన పార్వతీ రామ్ నేత

నవతెలంగాణ-జహీరాబాద్

రాఖీ పౌర్ణమి సందర్భంగా జహీరాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పి. రాములు నేత సతీమణి పార్వతి రామ్ నేత బుధవారం టీఎస్ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ నివాసానికి వెళ్లి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపి.. రాఖీ కట్టారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి అన్నా చెల్లెళ్ల ఆత్మీయ బంధానికి ప్రతీక అన్నారు. కాగా తన్వీర్ కూడా సంతోషం వ్యక్తం చేస్తూ.. కుల మతాలకతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఇలాంటి పండుగలు జరుపుకోవాలనారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పి.రాములు నేత తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మండలంలోని చాప్ట-కె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో ఘుర్‌గొండ, రాంగొండ, ఘల్‌గొండ, హన్మంతు, సిద్దుగొండ, గణపతి, వెంకట్ గొండ, మల్లేష్, రాం గొండ, సుభాష్ గొండ, ప్రవీణ్ గొండ, బస్ గొండ, కల్‌గొండ, నవనాథ్ గొండ, మాణిక్ గొండ, మారుతి గొండ మరియు వారి కుటుంబ సభ్యులు 50 మంది ఉన్నారు. వారితో పాటుగా ఎంపీటీసీ రాజు, సర్పంచ్ సంగమ్మ - సంగప్ప, గ్రామ పార్టీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, బీఆర్ఎస్వీ నాయకులు అశోక్ రెడ్డి, రాం గొండ, తుకారాం పటేల్, యువనాయకులు నవనాథ్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధికే ప్రజలు పట్టం కడుతారు

నవతెలంగాణ-కంగ్టి

నియోజకర్గంలో జరుగుతున్న అభివృద్ధికే ప్రజలు మరోమారు పట్టం కడుతారని స్థానిక ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. మండల ంలోని తుర్కవడ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభ్రివృద్దిని చూసి ప్రజలు పార్టీలో చేరుతున్నారన్నారు. కాగా గ్రామానికి చెందిన సుమారు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు ఏస్కి గంగారం, నాయకులు అంజనేయులు సేట్, వెంకట్ రెడ్డి, సంతోస్ పాటిల్, పవన్, కోటె బసప్ప, కోటె సతీస్ తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి ఓ వరం

నవతెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం లాంటిదని రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని శాంతి నగరానికి చెందిన సమ్రిన్ ఫాతిమా అనారోగ్యంతో బాధపడుతూ.. నిమ్స్ హాస్పటల్‌లో చేరారు. మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయానికి ఎంపీ బీబీ పాటిల్‌ను సంప్రదించగా తక్షణమే స్పందించిన ఆయన.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.1.50 లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించారు. సంబంధిత ఎల్ఓసీ పత్రాన్ని ఎంపీ బీబీ పాటిల్ ఆదేశాలతో సమ్రిన్ ఫాతిమా కుటుంబ సభ్యులకు షేక్ ఫరీద్ బుధవారం అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ బీబీ పాటిల్‌కు సిమ్రాన్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని దోమడుగు పంచాయతీ పరిధిలోని ఉప్పరి దోమడుగు చెరువులో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్‌లోని చింతల్ భగత్‌సింగ్ నగర్‌లో నివాసముండే లింగాల మధుసూదన్(44) అనే వ్యక్తి పెయింటింగ్ పనిమీద మెదక్ జిల్లాకు వెళ్తున్నట్టు ఇంట్లో చెప్పి బయల్దేరాడు. ఈ క్రమంలో మండలంలోని ఉప్పరి దోమడుగు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకు న్నాడు. అయితే మృతుని భార్య, పిల్లలు గత ఐదేండ్లుగా అతనికి దూరంగా ఉండడంతో.. చెల్లెలి ఇంట్లో ఉంటూ పెయింటింగ్ పనులు చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన అతడు.. ఆత్మహత్య చేసుకుని ఉంటాడని మృతుని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్సై తెలిపారు.



ప్రతిభ విద్యానికేతన్‌లో రాఖీ సంబురాలు

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రతిభా విద్యానికేతన్ హైస్కూల్లో బుధవారం రాఖీ పండుగ ఉత్సవాలను విద్యార్థులు సంబురంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు రాఖీలు కట్టుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ మాట్లాడుతూ.. గొప్ప చరిత్ర, సంస్కృతి, వారసత్వం, సాంప్రదాయాలకు మనం నిర్వహించుకునే వివిధ రకాలైన పండుగలే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సాకారమైన పేదల సొంతింటి కల

- పటాన్‌చెరువు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- మొదటి విడత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి
- ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో 500 మంది లబ్ధిదారుల ఎంపిక



నవతెలంగాణ-పటాన్‌చెరు

నిరుపేదలకు ఆధునిక వసతులతో అత్యంత ఖరీదైన ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించి, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మొదటి విడత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శరత్ కుమార్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో అర్హులైన 4137 మంది లబ్ధిదారుల లిస్టుని రాండమైజేషన్ పద్ధతిలో 500 మంది లబ్ధిదారులను మొదటి విడతగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కడు పేదరికం అనుభవిస్తూ.. చాలీచాలని జీతాలతో జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలకు ఆత్మగౌరవంతో జీవించాలన్న సమున్నత లక్ష్యంతో అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించడం జరిగిందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరు, ఉస్మాన్ నగర్, అమీన్పూర్ పరిధిలో నిర్మిం చిన 30 వేలకు పైగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో.. పటాన్‌చెరు కి నాలుగు వేల ఇళ్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలోని భారతినగర్, పటాన్‌చెరు, రామ చంద్రాపురం డివిజన్ల పరిధిలో 9900 మంది దరఖాస్తు చేసుకోగా, 4132 మందిని అర్హులుగా గుర్తించి జాబితా తయారు చేయడం జరిగిందన్నారు. మొదటి విడతగా 500 మందిని పూర్తి పారదర్శకతతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎంపిక చేయడం జరిగిందన్నారు. మిగిలిన లబ్ధిదారులకు విడతలవారీగా లాటరీ పద్ధతిన కేటాయించడం జరుగుతుందని చెప్పారు. వాటితోపాటు ఆయా గ్రామాల రెవెన్యూ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోనూ స్థానికులకు కేటాయింపులు జరుగుతాయన్నారు. ఇందుకు అనుగుణంగా మరో రెండు వేల ఇళ్లను వీరికి కేటాయించబోతున్నట్టు చెప్పారు. నిరుపేదల కోసం కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం ఆసియాలోనే అతిపెద్ద గేటెడ్ కమ్యూనిటీగా గుర్తింపు పొందిందని ఆనందం వ్యక్తం చేశారు.ఎంపికైన లబ్ధిదారులందరికీ పండగ వాతావరణంలో వేద మంత్రోచ్చారణల మధ్య గృహప్రవేశాలు చేయిస్తామని తెలిపారు. మొదటి విడతలో ఎంపికైన పటాన్‌చెరు పట్టణం జేపీ కాలనీకి చెందిన శ్రీలక్ష్మికి ఎమ్మెల్యే స్వయంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తమ జీవితంలో సొంతింటి కల సాకారం అవుతుందని అనుకోలేదని తీవ్ర భాగోద్వేగానికి లోనయ్యారు. జిల్లా కలెక్టర్ శరత్ కుమార్ మాట్లాడుతూ.. పైరవీకారులకు తావు లేకుండా పూర్తి పారదర్శకతతో లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. విడతలవారీగా మిగిలిన లబ్ధిదారులకు కేటాయి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, ఆర్డీవో రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, సుప్రజా వెంకట్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజ య్ కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, జిహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్, తహసీల్దార్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం

నవతెలంగాణ-జోగిపేట

స్థానిక నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మేజర్ ధ్యాన్చంద్ జన్మదినం ను పురస్కరించుకొని గత రెండ్రోజులుగా కళాశాలలోని విద్యార్థులకు క్రీడల పోటీలను కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సుప్రియ ఆధ్వర్యంలో నిర్వ హించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సి పల్ డాక్టర్ పి.అడవి రాజు చేతుల మీదుగా బుధవారం బహువతుల ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.అడవి రాజు మాట్లా డుతూ.. విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడలపై ఆసక్తి కలిగి ఉండాలని తద్వారా శారీరక మరియు మానసిక ధృఢత్వం కలుగుతుందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో యువ తరంగం మరియు యూనివర్సిటీ స్థాయిలలో క్రీడల పోటీల ను ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని వాటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు భవిష్యత్తులో వివిధ ఉద్యోగాలలో రిజర్వేషన్ సదుపాయం కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సుప్రియ, వైస్ ప్రిన్సిపల్ ఆర్. లలిత, అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ. గోపాల్, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామానికి చెందిన సుమారు 30 మందికి పైగా బీజేపీ, కాంగ్రెస్ నాయకులు టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి చింతా ప్రభాకర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధి చేసేది బీఆర్ఎస్ మాత్రమే అని నమ్మి.. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో గిర్మాపూర్ మాజీ సర్పంచ్ పట్లోళ్ల వెంకటయ్య, వడ్ల గోపాల్, వార్డు మెంబర్లు సారా రవీందర్ గౌడ్, గొల్ల మల్లేశం, అశోక్, పోలీసు రాజు, గొల్ల నర్సింలు, ఆరిఫ్, యాదగిరి, మహేష్, చంటి, శ్రీకాంత్,శ్రీనివాస్, గొల్లరాము, శాంతి కుమార్, అరవింద్, సతీష్, ప్రతాప్, గొల్ల మల్లేశం, కృష్ణ, ఇసుజుపేట, కృష్ణ, నర్సింగ్, రావు,రషీద్, రామ చంద్రయ్య, వెంకటేశం,శేఖర్, మల్లేశం,లక్ష్మణ్,రాజు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు ఎం.విట్టల్, జెడ్పీటీసీ పద్మావతి పాండురంగం, వైస్ ఎంపీపీ రామచంద్రయ్య, సర్పంచ్ రుక్మద్దీన్, మాజీ సర్పం చులు రామా గౌడ్, పి.జయరములు, కృష్ణ, గిర్మాపూర్ ఉపసర్పంచ్ ఆంజనేయులు, గిర్మాపూర్ మాజీ ఉపసర్పంచ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- లేని యెడల సెప్టెంబర్ 2నుంచి విధుల బహిష్కరణ
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్



నవతెలంగాణ-జహీరాబాద్

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని.. లేని యెడల సెప్టెంబర్ 2 నుంచి విధులను బహిష్కరిస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. ఎన్నికల అనంతరం వాటిని మర్చిపోవడం సరికాదన్నారు. తెలంగాణలో కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండదన్న కేసీఆర్.. కాంట్రాక్టు వ్యవస్థలో ఉన్న మున్సిపల్ కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయడం లేదన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన రూ.21 వేల కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలన్నారు. జహీరాబాద్‌లో వారాంతపు సెలవులు అమలు కావడం లేదని, ఈఎస్ఐ పీఎఫ్ సమస్యలు ఉన్నాయన్నారు. సబ్బులు, నూనెలు, ఇవ్వటం లేదని యూనిఫామ్ కూడా లేకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన చేస్తామని, సెప్టెంబర్ 2నుండి విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కామయ్య, యశోదమ్మ, చంటి శేఖర్, తుకారం, విట్టల్, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల గ్రామానికి చెందిన పల్లె నారాయణ, ఎరుకలి పరమేష్ అనే ఇద్దరు అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. ఈ విషయం తెల్సుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు, గుమ్మడిదల మాజీ ఉపసర్పంచ్ ఎం.నరేందర్ రెడ్డి బుధవారం తన యువసేన సభ్యులతో కలిసి మృతుల కుటుంబాలను పరామర్శించారు. తన వంతు సహాయంగా ఇరు కుటుంబాలకు రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఎప్పటికప్పుడు వివిధ రూపాల్లో తన వంతు సహాయం అందజేస్తున్నానని.. ఇకవ యందు కూడా తన వద్దకు వచ్చిన వారికి సాయపడు తుంటానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకుల ఆంజనేయులు, అతినారం రాము, నాయకులు దాసరి ఆంజనేయులు యాదవ్, ఆరోల్ల దత్త్రాతేయ, పడమటి రవీందర్ రెడ్డి, చిమ్ముల శ్రీనివాస్ రెడ్డి, నిమ్మ సంతోష్ రెడ్డి, నవీన్, దినేష్, తుడుం రాజు, శ్రీకాంత్ గౌడ్, రమేష్, నరేష్, వినేష్, జాంగిర్, కుమార్, చిన్న, గణేష్, మంగలి గణేష్, బాలేష్, హరీష్, వినోద్ తదితరులు ఉన్నారు

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం 'గోసి గొంగడి వేసి' ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన 583 మంది ఉద్యమ కళాకాలకు 2015లో ప్రభుత్వ ఉద్యోగాలను సీఎం కేసీఆర్ కల్పించిన విషయం విధితమే. అయితే తాజాగా 30 శాతం పీఆర్సీని కూడా వారికి వర్తించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల సంగారెడ్డి జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు.. ముఖ్యమంత్రి కేసీఆర్, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సాంస్కృతిక సారథి చైర్మెన్ రసమయి బాలకిషన్ చిత్రపటాలకు కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు నీరుడి దుర్గేశ్, శేకర్ గౌడ్ కళాకారులు మామిడి సాయిలు, చామంతి సీనన్న, భామిని నవీన్, అయి దాల సునీల్, రమేష్, శంకర్, మదన్‌సింగ్, రాజు రాథోడ్, వినేష్, రవీందర్, మల్లేష్, సంధ్య,స్వప్న తదితరులు పాల్గొన్నారు.



వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్

వ్యాపారంలో కస్టమర్లకు సరియైన నాణ్యతో పాటు వారికి తగినంత గౌరవం ఇవ్వడం వల్ల.. వ్యాపారాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ నందారం నరసింహ గౌడ్ అన్నారు. అమీన్ పూర్ మున్సిపాల్టీ పరిధిలోని జయలక్ష్మి నగర్ 12వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కేక్ స్టూడియో బేకర్స్‌ను ఆయన చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు మున్సిపల్ వైస్ చైర్మెన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్ మంజుల ప్రమోద్ రెడ్డికి పుష్ప గుచ్చాన్ని అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాలనీవాసులు, తదితరులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీ వసంత్ ఆత్మీయ సమ్మేళనం

- వచ్చే సోమవారం షెట్కార్ ఫంక్షన్ హాల్లో భారీ సమావేశం
- భవిష్యత్ కార్యాచరణకు సిద్ధం
- వివిధ పార్టీల అసంతృప్తులతోనూ చర్చలు



నవతెలంగాణ-జహీరాబాద్

గత తొమ్మిది రోజులుగా వివిధ స్థాయిల్లో అసంతృప్తి వ్యక్తం చేస్తున్న సామాజిక ఉద్యమకారుడు.. 'జయహో జహీరాబాద్' నినాద కర్త ఢిల్లీ వసంత్ భవిష్యత్ కార్యాచరణకు సిద్ధమ వుతున్నాడు. ఇప్పటికే జహీరాబాద్ ఎమ్మెల్యేగా ఎట్టి పరిస్థితిలో పోటీ చేస్తానని తెగేసి చెప్పిన ఆయన.. గత కొన్ని రోజులుగా తన అంతరంగికులతో, వివిధ సంఘాలతో, రైతులతో, కార్మికులతో, మండలాల నాయకులతో చర్చిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే దళితబంధుపై తన వర్గానికి జరిగిన తీవ్ర అన్యాయంపై గొంతు విప్పాడు. యువతకు ఉపాధి, చెరుకు రైతుల సమస్యలపై ఇప్పటికే ఎమ్మెల్యేను ప్రశ్నించిన ఆయన.. ఇప్పటివరకు తాను ఇచ్చిన దళితబంధు లిస్ట్‌పై ఒక్కరికి కూడా న్యాయం చేయకపోవడంపై భగ్గుమని తన అసహనాన్ని, నిరసనను వ్యక్తం చేస్తున్నారు. ఇక తాడో… పేడో తేల్చు కోవాలని వచ్చే సోమవారం షెట్కార్ ఫంక్షన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఇందుకోసం వివిధ పార్టీల్లో ఉన్న అసంతృప్త నాయ కులను కూడా సంప్రదిస్తున్నారు. జహీరాబాద్ అభివృదికి కోసం ఎంతటి సాహసానికైనా ఒడికడతానని ఇప్పటికే తెగేసి చెప్పారు. తన 22 ఏండ్ల సామాజిక సేవను జహీరాబాద్ ప్రజలు గమనించి.. సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ వసంత్ బృంద సభ్యులు రైతు నాయకులు బిల్లి పురం మాధవ్ రెడ్డి, విశాల్ గోడ్కే, కృష్ణ, యాసీర్ ఖాన్, అశోక్ పాటిల్, నారాయణ, శివ ప్రసాద్ మాదినం, జైపాల్, పాపన్న, రాజు, విష్ణు, ఓంకార్, శ్రీనివాస్ ముదుగొండ, స్టీవెన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆధీనంలోనే విద్యా వ్యవస్థ కొనసాగాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ ఆధీనంలోనే విద్యా వ్యవస్థను కొనసాగించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఎం.పరుశురాం డిమాండ్ చేశారు. బీఈడీ, డీఈడీ అభ్యర్థులపై లాఠీఛార్జి చేయడం సిగ్గు చేటన్నారు. సంగారెడ్డి జిల్లా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ అధ్యక్షతన స్థానిక టీపీటీఎఫ్ భవన్‌లో బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరశురాం హాజరై మాటడారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో విద్యారంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రభుత్వ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తూ.. సమస్యల వలయంలోకి నెట్టివేస్తున్నదన్నారు. గత మూడేండ్ల నుంచి ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ రూ.5500 కోట్ల బకాయిలు విడుదల చేయకుండా కాలయాపన చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వ విద్యారంగం బాగుపడాలంటే ఖాళీగా ఉన్న 20వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కానీ ఆర్థిక శాఖ అనుమతి పేరుతో కేవలం 6000 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తూ నిరుద్యోగం జీవితాలతో చెలగాటం ఆడటం సరికాదన్నారు. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని అడిగిన బీఈడీ, డీఈడీ అభ్యర్థులపై విచక్షణారహితంగా పోలిసులు లాఠీఛార్జ్ చేయటం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణం విడు దల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా గతంలో వివిధ విద్యార్థి సంఘాల్లో పనిచేసిన సందీప్, అర్జున్, వంశీ, వాసులు పీడీఎస్‌యూలో చేరారు. వారిని రాష్ట్ర అధ్యక్షులు సాధారణంగా ఆహ్వానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్, కార్యదర్శి నరసింహా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గంజి హర్షిత్, జిల్లా కోశాధికారి శ్రీకాంత్, నాయకులు సందీప్, అర్జున్, సాయికుమార్, ప్రదీప్ కుమార్, వంశీ, నవీన అర్చన శ్రీనిధి, అనుష, నవనీత, గౌరీ ప్రియ, భవ్య, సౌమ్య, మౌనిక, పల్లవి తదితరులు పాల్గొన్నారు

సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-జహీరాబాద్

దూప దీప నైవేద్యం పథకం కింద అర్చకుల గౌరవ భృతిని రూ.6000 నుంచి రూ.10,000 పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బీఆర్ఎస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సీఎం కేసీఆర్ తీర్చి దిద్దుతున్నారన్నారు. అన్ని మతాలకు సమాన గౌరవం ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలోని యాదాద్రి ఆలయాన్ని ఎంతో వైభవంగా తీర్చిదిద్దిన ఘనత మన కేసీఆర్‌కే దక్కిందన్నారు. దీంతోపాటు రాష్ట్రంలోని అనేక దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నారని, తాజాగా ఆలయాల్లో పనిచేసే పూజా రుల వేతనాన్ని పెంచి వారి కుటుంబాలకు అండగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, పాండు ముదిరాజ్, సందీప్ రాజ్, శివసాయి ముదిరాజ్, నరేందర్ రెడ్డి, ప్రశాంత్ దేశ్పాండే, శ్రీకాంత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-జహీరాబాద్

అధికార పార్టీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున్ తెలిపారు. ఫిర్యాదు చేసిన అనంతరం మల్లికార్జున్ మాట్లాడుతూ.. ఆదివారం రాత్రి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్ నాయకుల పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. మర్రి జనార్దన్‌రెడ్డిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని వెంటనే కేసు నమోదు చే యా లని కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ బబ్లూ, నరేష్, సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్లు జహీర్ అరబ్బీ, శివసాయి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రవిచౌహాన్, ప్రవీణ్ పాల్గొన్నారు.



రేపటి 'ఛలో హైదరాబాద్'ను దిగ్విజయం చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి యూఎస్పీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రేపు(శుక్రవారం) నిర్వహించతలపెట్టిన మహాధర్నాకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని యూఎస్పీసీ జిల్లా నాయకులు సుకుమార్ విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ పట్టణంలోని రంజోల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం జరిగిన సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా నాయకులు అశోక్, శ్యాం, సమీయొద్దీ, విట్టల్, సుకుమార్, జగన్మోహన్, యాదయ్య, నర్సీములు, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

నాకు నువ్వు రక్ష, నీకు నేను రక్ష



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష అంటూ బుధవారం రాఖీ పౌర్ణమి వేడుకలను అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రీతిగా ఆయా పాఠశాలల్లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. చందాయిపేట ప్రైమరీ స్కూల్, వల్లభాపూర్ ప్రైమరీ స్కూల్, చేగుంట బ్రిలియంట్ స్కూల్, కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు , ఉపాధ్యాయులు పాల్గొని రక్షాబంధన్ అన్నా చెల్లెలు రక్తసంబంధం మానవత విలువలు గురించి తెలిసేలా ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్ రెడ్డి, కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ లింగమూర్తి, బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ కృష్ణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపూర్.కె లో పౌర హక్కుల దినోత్సవం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని వెంకటాపూర్ కే గ్రామంలో బుధవారం నాడు మండల రెవెన్యూ అధికారి ఆర్ ఐ గంగాధర్ గౌడ్ గ్రామ సర్పంచి అనిల్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఐ మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా అంటరానితనం కుల వివక్ష హెూటలలో రెండు గ్లాసుల పద్ధతి దేవాలయాల ప్రవేశంలో ఆటంకాలు ఉన్న సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామంలో పౌరులకు ఏవైనా భంగం కలిగించిన అవమానపరిచిన వివక్షకు గురిచేసిన ఎలాంటి సమస్యలు ఎదురైన సంబంధిత అధికారులకు తెలియజేస్తూ చట్టపరమైన శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రాజలింగం పోలీస్ సిబ్బంది ఉప సర్పంచ్ శేఖర్ వార్డు సభ్యులు రాజు, రాజేందర్, జనగామ వెంకట్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకి కార్డెన్ సర్చ్

నవతెలంగాణ-టేక్మాల్



నేరాల నియంత్రణకే పోలీస్ శాఖ ఆ ధ్వర్యంలో కార్డన్ సెర్చ్, కమ్యూనిటీ కనెక్టివిటీ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు అల్లాదుర్గం సిఐ జార్జ్ తెలిపారు. మండలంలోని దాదాయి పల్లి గ్రామంలో బుధ వారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ గ్రా మాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని కోరారు. వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తమపై వేధింపులను మహిళలు నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాద చేయవచ్చని పేర్కొన్నారు. యువత చదువుపై శ్రద్ధ వహించాలని అన్నారు. వాహనాలు నడిపే వారు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకో వాలని సూచించారు. సరైన పత్రాలు లేని 40 ద్విచక్ర వాహనాలు,ఒక్క ఆటోలను సీజ్ చేశారు. అనంతరం వాహన ధ్రువపత్రాలను చూయించిన యజమానులకు వాహనాలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ఎస్సై బాలరాజ్, అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి, టేక్మాల్ ఎస్సై రమేష్, ఏ ఎస్ ఐ లు తుక్కయ్య దయానంద్ సిబ్బంది ఉన్నారు.

బ్యాంకు బ్యాలెన్స్ బతావో



నవ తెలంగాణ-నిజాంపేట్

మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో బుధవారం నాడు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బ్యాంకు వినియోగదారులకు మైక్రోసాఫ్ట్ కన్సల్టింగ్ అనే ప్రైవేట్ సంస్థ నూతన విధానాన్ని తీసుకువచ్చిందనీ దీనిపై అవగాహన కల్పించడం జరిగిందని సత్యరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి రైతులు వారికి వారి బ్యాంకు బ్యాలెన్స్ తెలుసుకోవాలంటే బ్యాంకు వెళ్లవలసి వస్తుందని బ్యాంకు వెళ్లే పని చేయకుండా ఉన్నచోటే తమ బ్యాంకు బ్యాలెన్స్ తెలుసుకునే విధంగా నూతన పద్ధతిని తీసుకు వస్తున్నామని ఆయన తెలిపారు. భారతదేశంలో సిద్దిపేట జిల్లాలో 30 గ్రామాల్లో పర్యటించి 60 మందికి అవగాహన కల్పించామని తెలిపారు. దీని ద్వారా వినియోగదారులు తమ సమయాన్ని పొదుపు చేసుకోవచ్చన్నారు.

ఎన్నికల వేళ బిజేపి కపట ప్రేమ

- బీఆర్ఎస్ పార్టీ మెదక్ పట్టణ సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ సురేష్ కుమార్



నవతెలంగాణ-మెదక్

ఎన్నికల వేళ బిజేపి కపట ప్రేమ నటిస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తుందని బీఆర్ఎస్ పార్టీ మెదక్ పట్టణ సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ సురేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గ్యాస్ సిలెండర్‌పై రూ.200 తగ్గించామని గొప్పలు చెప్పుకుంటున్న బీజేపీ నాయకులు రూ. 800 లకు పెంచింది ఎవరనే విషయాన్ని చెప్పాలని ప్రశ్నించారు. గతంలో రూ. 450 ఉన్న సిలెండర్ ధరను కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజేపి పార్టీ రూ. 1200 పైచిలుకు పెంచేసి సామాన్య ప్రజల జీవితాల పై పెనుభారం మోపిందని విమర్శించారు. సామాజిక మాధ్యమాలు, వాట్సప్, యూనివర్సిటీ ఫేక్ బ్యాచ్ లతో పెరిగిన ధరలకు కారణం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలని తప్పుడు ప్రచారాలు చేసిన బిజేపి ఇప్పుడు ఎన్నికల సందర్భంగా కపట ప్రేమ నటిస్తూ రూ. 200 తగ్గించామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పెంచిన రూ. 600 తగ్గించాలని డిమాండ్ చేశారు. బిజేపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ సమావేశంలో కిరణ్ తదితరులు ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ఠకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-నార్సింగి



మండల పరిధిలోని కాసులాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాన్ని సెప్టెంబర్ 2 న మొదలుపెట్టి 4నాడు విగ్రహప్రతిష్ఠి చేయనున్నారు. ఈ సందర్భంగా నార్సింగి మండల అధ్యక్షుడు మైలారం బాబు అధ్యక్షతన యాదవ సంఘం సభ్యులు మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి నీ హైదరాబాద్ లోని నివాసంలో కలుసుకుని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాసులాపూర్ యాదవ సంఘం అధ్యక్షుడు వీరబోయిన లింగం, ఉపాధ్యక్షుడు ఏషబోయిన పెద్ద మల్లేశం, సభ్యులు శ్రీనివాస్, నవీన్, స్వామి, యాదగిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య



కర్ణాటక రాష్ట్రం వ్యక్తిగా గుర్తింపు

నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల పరిధిలో శ్రీనివాస్ నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో వస్తున్న రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వరాల ప్రకారం బైకుపై వచ్చి అల్లంత దూరంలో నిలిపి అతివేగంగా వస్తున్న రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు విషయం తెలుసుకున్న కామారెడ్డి హెడ్ కానిస్టేబుల్ వరలక్ష్మి సంఘటన చేరుకొని ఆధార్ కార్డు ఆధారంగా కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా కాలేరు గ్రామం చెందిన వాడుగా గుర్తించమన్నారు తండ్రి బసప్పకు సమాచారం చేరవేశారమన్నారు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం కామరెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆమె తెలిపారు


మైనంపల్లి రోహిత్ రావును కలిసిన జడ్చెరువు తండావాసులు



నవతెలంగాణ-నిజాంపేట

మైనంపల్లి రోహిత్ రావును జడ్చెరువు తండావాసులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని జెడ్ చెరువు తండా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కొంపల్లిలోని మైనం పల్లి రోహిత్ రావును కలిసి శాలువాతో సన్మానించడం జరిగిందన్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కి దాదాపు 20 సంవత్సరాలు అవకాశం ఇచ్చామని, ఈసారి మాత్రం వేరే వ్యక్తిని ఎన్నుకున్నట్లయితే మెదక్ నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని ఆశతోనే మైనంపల్లి రోహిత్ రావు ను కలవడం జరిగిందన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో ఒక్క ఇంజనీరింగ్ కాలేజ్ గాని మెదక్ మెడికల్ కాలేజీ గాని, లేకపోవడం ఇదే నిదర్శనం అన్నారు, గెలిచిన వెంటనే నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని మాట ఇచ్చి మరిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాలోతు నరేష్ , రామావత్ గోపాల్ , రవి ,రమేష్ సింగ్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు

వివాహ వేడుకలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు



నవ తెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన బెస్త నరసింహులు కూతురు వివాహానికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి బుధవారం నూతన వధూవరులను ఆశీర్వదించి అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లింగం గౌడ్ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, కన్నాపురం బాగులు గౌడ్, మంగిలి పల్లి సత్తయ్య, సత్తయ్య భాస్కర్ , పాక రాజు , పాక రాజయ్య, పంపరి నర్సింలు, కాసుల బాధ రాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కంకర పోశారు.. బీటీ మరిచారు

- మెటల్ వేసి మూడు నెలలు కావస్తున్నా నేటికీ చేపట్టని బీటీ నిర్మాణం
- రెండున్నర కిలోమీటర్లు, రూ.1.50 కోట్లు మంజూరు
- ఇబ్బందికరంగా మారిన వరిగుంతం రోడ్డు

నవతెలంగాణ- కొల్చారం



బీటీ రోడ్డు నిర్మాణం కోసం మెటల్ వేసి దాదాపు మూడు నెలలు కావస్తున్నా నేటికీ బీటీ నిర్మాణం చేపట్టకపోవడంతో పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే పనులు నిలిచిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మెదక్- జోగిపేట ప్రధాన రహదారిని ఆనుకుని వరిగుంతం మీదుగా మండల కేంద్రం కొల్చారంకు వెళ్ళే రహదారి గతకొంత కాలంగా అస్తవ్యస్తంగా ఉన్న విషయం తెలిసిందే.. అయితే పనులు ప్రారంభించాలని గతంలోనే ప్రభుత్వం రెండున్నర కిలోమీటర్ల మేర రూ. 1కోటి 50లక్షలు మంజూరు చేసింది. కాగా పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యపూరితంగా మార్గమధ్యలో పనులు వదిలేయడంతో నిత్యం మండల కేంద్రానికి వెళ్ళే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు పూర్తిచేసే విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరూ చొరవ చూపడం లేదని దీంతో సదరు కాంట్రాక్టర్ నిర్లక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడని వాహనదారులు వాపోతున్నారు. కంకర పోసి వదిలేసిన రోడ్డుపై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బీటీ నిర్మాణం చేపట్టాలని గతంలో ఎన్నోసార్లు ఆందోళనలు చేసినప్పటికీ మరమ్మత్తు పనులు ప్రారంభించినట్టె ప్రారంభించి మార్గమధ్యలో వదిలేశారు. దీంతో ప్రభుత్వంపై, ప్రజాప్రతినిధులపై, అధికారులపై స్థానికులు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనప్పటికీ, వాతావరణం అనుకూలంగా ఉన్నా పనులు చేపట్టకపోవడం ఏంటని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని అసంపూర్తి బీటీ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయించాలని పరిసర తండాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

వర్షాలు కురిసినందున పనులు ఆపేశాం



ఇర్ఫాన్, పంచాయతీరాజ్ ఏఈ, కొల్చారం

పనులు ప్రారంభ దశలోనే వాతావరణంలో మార్పులు వచ్చి వర్షాలు కురిశాయి. దీంతో పనులు ఆపేశాం. పనులు నాణ్యతగా ఉండాలంటే వాతావరణంలో మార్పులు ఉండకూడదు. ప్రస్తుతం ఎండలు కొడుతున్నాయి. పనులు త్వరలోనే ప్రారంభిస్తాం.

టీచర్ పోస్టులను భర్తీ చేయాలి



ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్

నవతెలంగాణ - మెదక్

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ పేర్కొన్నారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముందు శాంతియుతంగా ధర్నా చేస్తున్న డిఎడ్, బిఎడ్ అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జి చేసి అరెస్టు చేయడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మెదక్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రం న్యూ బస్ స్టాండ్ దగ్గర విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో 22 వేల టీచర్ పోస్టులు తెలుగు మీడియం పాఠశాలల్లో, మరో 20 వేల పోస్టులు ఇంగ్లీషు మీడియం పాఠశాలలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే ప్రభుత్వం కేవలం 5089 పోస్టులను మాత్రమే ఖాళీగా ఉన్నాయని, డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తామని ప్రకటించడం నిరుద్యోగ విద్యార్థి, యువకులను మరొకసారి మోసం చేయడమేనని తెలిపారు. ఇప్పటికే పేద విద్యార్థులు అప్పులు చేసి ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో కోచింగ్ లు తీసుకొని నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ఇది తీవ్ర ఆవేదన అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గత అసెంబ్లీ సమావేశాలలో 13500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారని, కానీ అన్ని పోస్టులను క్రమేణా కుదించి కేవలం 5089 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం వారిని మోసగించడమే అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రకారమైనా 13500 పోస్టులను భర్తీ చేయాలని అడిగితే అభ్యర్థుల పై పోలిసులతో లాఠీచార్జీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గాయాలు పాలు చేసి రక్తం వచ్చేలా అభ్యర్థులను పోలీసులు కొట్టారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 300 మందిని అరెస్ట్ చేసి గోషామహల్ కు తరలించారని, బంగారు తెలంగాణలో ఉద్యోగాల కోసం లాఠీ దెబ్బలు తినాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని లేని పక్షంలో ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్, సహాయ కార్యదర్శి అజయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మదన్ రెడ్డికే టికెట్ రావాలి

- మాజీ సర్పంచ్ స్రవంతి నవీన్ ఆధ్వర్యంలో వీరభద్ర స్వామి దేవాలయానికి పాదయాత్ర
- మాజీ సర్పంచ్ స్రవంతి నవీన్ గుప్తకు ఘన స్వాగతం పలికిన నాయకులు





నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డికే మరోసారి టికెట్ ఇవ్వాలంటూ శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో 200 మంది కార్యకర్తలతో బొంతపల్లి లోని వీరభద్ర స్వామి ఆలయానికి. శివ్వంపేట నుంచి పాదయాత్ర నిర్వహించారు. మండల కేంద్రమైన శివ్వంపేట నుంచి ప్రారంభమైన పాదయాత్ర చిన్న గొట్టిముక్కుల మీదుగా చాకరిమెట్లలోని సహకార ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకొని నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ ఎమ్మెల్యే మదన్ రెడ్డికె వచ్చేలా చూడాలని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. .అనంతరం పాదయాత్రగా నర్సాపూర్ చేరుకున్నారు. పాదయాత్రకు నర్సాపూర్‌లో బిఆర్ఎస్ నాయకులు పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో స్వాగతం పలికారు . ఈ సందర్భంగా శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా మాట్లాడుతూ. నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి గాను ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే మదన్ రెడ్డి 9 సంవత్సరాల పాలనలో నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేశాడని అన్నారు, రెండుసార్లు ఎమ్మెల్యేగా మదన్ రెడ్డి పదవిలో ఉండి ఎలాంటి అవినీతి ఆరోపణలకు తావు లేకుండా అభివృద్ధి చేశాడన్నారు .మూడోసారి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ టికెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్ రెడ్డికే ఇవ్వాలని వేడుకున్నారు. అనంతరం నర్సాపూర్ నుంచి గుమ్మడిదల మీదుగా బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయానికి పాదయాత్రగా చేరుకొని , మదన్ రెడ్డి కె టికెట్ రావాలని ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్ ,శివ్వంపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రమణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి గంగాధర్ , పాదయాత్రకు బయలుదేరిన వారిలో శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్ , అంజయ్య , గణేష్ నారాయణ, వెంకటేష్, సంజీవ్ , మల్లేష్ ,ముత్యాలు , శ్రీనివాస్ , అరుణ్, కె.గణేష్, ఆంజనేయులు శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్షయపాత్ర వాహనం అదుపుతప్పి బోల్తా



నవతెలంగాణ వెల్దుర్తి

అక్షయపాత్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన మండల పరిధిలో ఉప్పు లింగాపూర్ గ్రామ శివారులో బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వరాల ప్రకారం ఉప్పులింగాపూర్ నుండి దరిపల్లికి వెళుతున్న మార్గంలో రోడ్డు పనులు నిర్వహిస్తున్న క్రమంలో కంకర పరిచి ఉండడంతో అదుపుతప్పి రోడ్డు కిందికి పడిపోయినట్లు తెలిపారు డ్రైవర్ క్లీనర్ ప్రూటీలో తప్పించుకున్నట్లు తెలిపారు ఇరువురికి ఎలాంటి గాయాలు కాలేదు అన్నారు

పాఠశాలకు చేరని మధ్యాహ్న భోజనం



నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం మధ్యాహ్నం నుంచి సెలవు ఇచ్చారు. సెలవు కారణం గురించి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఎండీ బాఖర్ పాషా ను దర్యాప్తు చేయగా పాఠశాలకు మధ్యాహ్న భోజనం అక్షయ పాత్ర ద్వారా అందుతుందని, పాఠశాలకు భోజనం తెచ్చే వాహనం ప్రమాదానికి గురి అయ్యిందని అన్నారు. అక్షయ పాత్ర వారు ప్రత్యామ్నాయ వాహనం ఏర్పాటు చేసి భోజనం పంపుతున్నామని, భోజన సమయం మించిపోయినా అన్నం సరఫరా జరగలేదని తెలిపారు. విద్యార్థులను ఆకలితో ఉంచలేము కాబట్టి మధ్యాహ్నం నుంచి ఇంటికి పంపించి వేసామన్నారు. ఇలా జరగడం ఇదే తొలిసారి అని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

బీసీ నేతపై అక్రమ కేసులను ఖండిస్తున్నాం

నవతెలంగాణ- చేగుంట



సూర్యాపేటలో మహా ధర్నా కార్యక్రమానికి తరలివెళ్తున్న చేగుంట మండల అధ్యక్షులు టప్ప భానుచందర్‌ను బుధవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి చేగుంట స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రోద్భలం,ఒత్తిడితోనే వట్టే జానయ్య యాదవ్‌పై పోలీసులు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి జగదీశ్ రెడ్డి ఓడిపోతాడనే భయంతో వట్టే జానయ్య యాదవ్‌పై మంత్రి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. అన్ని పోలీసు స్టేషన్లలో ఏకకాలంలో కేసులు నమోదు చేసి పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపించాలనే కుట్రతోనే మంత్రి కొంతమందిని ఉసిగోల్పుతూ, నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.బీసీ నాయకుని పట్ల సూర్యాపేటలో పోలీసులు వ్యవహరించిన తీరు సరిగా లేదన్నారు.

మెడిసిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-చేగుంట



ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, మంచి ఆహారం తీసుకుని, రోజుకి 20 నిమిషాలు వ్యాయామం చేయాలని సర్పంచ్ వెంకటేశంగారి లక్ష్మి సిద్ధి రాములు అన్నారు. చేగుంట మండలం అనంత సాగర్ గ్రామం లో బుధవారం మెడిసిటీ వారి ఉచిత వైద్య శిబిరం సర్పంచ్ వెంకటేశం గారి లక్ష్మి సిద్ధిరాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు లోకేష్ జనరల్ మెడిసిన్, శైలజ అర్థమ లోజి, సృజన్ ఆర్థోపెటిక్స్,లు మాట్లాడుతూ సుమారు 150 మంది పేషెంట్లను ఒపి చూసామని, అందులో 30 మంది పేషెంట్లను వివిధ రకాలైన చికిత్సల కోసం మెడిసిటీ ఆసుపత్రికి తరలిస్తున్నామని, వచ్చిన పేషెంట్లకు ఆసుపత్రిలో భోజనం, ఉచిత వసతి కల్పిస్తామని అన్నారు. అనంతసాగర్ గ్రామంలో పేషెంట్లకు సుమారు రూ, 20,000 ఉచిత మెడిసిన్ అందజేశామని, తెలిపారు. సర్పంచ్ లక్ష్మి సిద్ధి రాములు మాట్లాడుతూ మా గ్రామంలో మంచి వైద్యాన్ని అందిస్తున్న మేడ్ సిటీ ఆస్పత్రి డాక్టర్లు, ఉచిత వైద్య శిబిరం పెట్టి, ఉచిత మందులు అందజేస్తున్న ఆసుపత్రికి మా గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది వెంకటాద్రి, సురేష్, కె. రాకేష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

బీఆర్ఎస్ ఉపసర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ- నిజాంపేట

మండల పరిధిలోని నందగోకుల్ గ్రామ బీఆర్ఎస్ ఉపసర్పంచి శ్రీనిధి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో జిల్లా అధ్యక్షులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా కాంటారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించలేకపోయారని ఆమె మాత్రం రూ.20 కోట్లతో ఇల్లు కట్టుకొని వెయ్యి ఎకరాల భూమిని సంపాదించుకుందన్నారు. ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని ఓడగోట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నిజాంపేట మండలంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుంటే కాంగ్రెస్ పార్టీ ధర్నా కార్యక్రమాలు చేస్తామని పిలుపునివ్వడంతో వెంటనే రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. కానీ రైతులకు ఖాతాలలో డబ్బులు జమ కాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలను ప్రవేశపెడతామని రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేస్తామని ఎస్సీ డిక్లరేషన్ పూర్తి చేశామని అదేవిధంగా ఎస్టి బీసీ డిక్లరేషన్లు చేస్తామన్నారు మైనార్టీ డిక్లరేషన్ కూడా చేస్తామన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఇంటి స్థలంతో పాటు 6 లక్షల వరకు ఇంటి నిర్మాణం కోసం ఇస్తామన్నారు. ఎక్కడ స్థలమున్న బీసీలకు రూ.5 లక్షల వరకు ఇంటి నిర్మాణానికి ఇస్తామన్నారు . మహిళలకు కర్ణాటక తరహాలో బస్సులో ప్రయాణం చేయడానికి ఉచిత సౌకర్యం కల్పిస్తామన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలోని ఆయా పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు. బక్కన్న గారి లింగం గౌడ్ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్. మండల ఉపాధ్యక్షుడు అందే స్వామి , కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎండి నసీరుద్దీన్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ ,పంజా బాబు లక్ష్మా గౌడ్, వెంకట్, రాంపూర్ ఉపసర్పంచ్ నర్సింలు, ఎండి సులేమాన్, తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు యాదగిరి కూతురు కళ్యాణి వివాహానికి హాజరుకావాలని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికు ఆహ్వాన పత్రికను ఆమె స్వగృహంలో బుధవారం అందజేశారు. ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి స్పందిస్తూ వివాహానికి తప్పకుండా వస్తానని సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దుబ్బరాజం గౌడ్ , అంజా గౌడ్, యాదగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం

- ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



నవతెలంగాణ-టేక్మాల్

నరసింహారావు దేశ్ పాండే బ్రదర్స్ సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బుధవారం దాదాయిపల్లి గ్రామంలో లోకకళ్యాణార్థం నిర్వహించిన యాగశాల, గోశాల, ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మూడు రోజులపాటు నిర్వహించరు. పక్క వారు బాధపడుతుంటే చూసి తట్టుకోలేని గుణంతో ఏదో ఒక సహాయాన్ని అందించే సేవా కార్యక్రమాలను చేశారని గుర్తు చేశారు ఇలాంటి దాన గుణం కొద్ది మందికి మాత్రమే ఉంటుందన్నారు. బర్దిపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులకు నర్సింగ్ రావు దేశ్పాండేతో కలిసి ఎమ్మెల్యే విద్యార్థులకు 18 సైకిళ్ల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషమని, కొనియాడారు. ఇలాంటి సేవలు మరెన్నో చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గ ప్రసాద్ దేశ్పాండే, విక్రమ్ దేశ్ పాండే, మండల పార్టీ అధ్యక్షులు వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్, టేక్మాల్ సర్పంచ్ సుప్రజా భాస్కర్, పిఎసిఎస్ డైరెక్టర్ దుర్గయ్య అశోక్ శ్రీశైలం నాయకులు తదితరులు ఉన్నారు.

సునీతా రెడ్డిపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి అండదండలతో భూకబ్జాలు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపి



నవ తెలంగాణ-నర్సాపూర్

గౌరవపదమైన హెూదాలో ఉండి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడం ఎంతవరకు సమంజసం అని, సునీత రెడ్డి పై గవర్నర్ కు ఫిర్యాదు చేస్తామని. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగా యిపల్లి గోపి అన్నారు. బుధవారం ఆయన నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు .స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి అండదండలతో ఆయన అనుచరులు నియోజకవర్గంలో భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు .2014లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆస్తులు, ఆయన అనుచరుల ఆస్తులు ఎంత ఉన్నాయో, ప్రస్తుతం ఎంత ఉన్నాయో చెప్పాలన్నారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి అవినీతిపరుడు అన్న మచ్చ తోని ప్రస్తుతం ఎమ్మెల్యే మదన్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వకుండా పెండింగ్ లో పెట్టారన్నారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో ముదిరాజ్ కులస్తులకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా ముదిరాజులకు అన్యాయం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా బరిలో ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాల్ దాస్ మల్లేష్ గౌడ్ ,ఆంజనేయులు గౌడ్, రవి గౌడ్, తదితరులు ఉన్నారు.

సిద్దిపేట 20
నవతెలంగాణ
గురువారం 31 ఆగస్టు 2023

అక్క కోసం 10 అడుగుల భారీ రాఖీ..



నవతెలంగాణ-గజ్వేల్

రాఖీ పౌర్ణమి సందర్భంగా పలు రకాల పూసలు, కుందేన్స్ ఉపయోగించి 10 అడుగుల భారీ రాఖీ చిత్రాన్ని గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది అన్నా చెల్లెలు అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహెూత్తరమైన పండుగ అన్నారు. ప్రతి సంవత్సరం రాఖీ కట్టే తమ అక్క ఈసారి లేదని, తమ అక్క మధుర జ్ఞాపకాలతోనే చిత్రించినట్లు చెప్పారు. ఈ చిత్రం తన అక్క సంధ్యారానికి అంకితమిస్తున్నా నన్నారు. ఈ చిత్రాన్ని మహిళలు తిలకించి.. అద్భుతంగా ఉందని కొనియాడారు. 2 రోజుల పాటు ఈ చిత్రాన్ని అభిమానుల సందర్శనార్థం ఉంచనున్నటు తెలిపారు.



గజ్వేల్ బాలుర హబ్‌లో ఎన్‌సిసి క్యాడెట్ల ఎంపిక



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ బాయ్స్ కాలేజీలో ఎన్‌సీసీ క్యాండిట్స్‌ని ఎంపిక చేసినట్టు సంగారెడ్డి బెటాలియన్ హవిల్దర్ సంతోష్ నింబు అన్నారు. బాయ్స్ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు బుధవారం ఎన్‌సిసి క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలేజీలో విద్యార్థులు ఎన్‌సిసి సెలెక్షన్ క్యాంపు నిర్వహించినట్టు చెప్పారు. ఈ సెలక్షన్‌లో 100 మంది విద్యార్థులు పాల్గొన్నరన్నారు. 2023-23 సంవత్సారానికి ఈ సెలెక్షన్ జరిగిందన్నారు. విద్యార్థుల ఎత్తు, బరువు, శారీరక ధారుద్యము, ఇతర క్రీడా విభాగ నైపుణ్యములను ప్రకారం నిర్వహించామన్నారు. ఈ పోటీలు కళాశాల యన్ సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ భవాని ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. ఈ నిర్వహణలో 55 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ సురేంద్ర సింగ్,అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని సంగుపల్లి లోని 6, 7వ వార్డ్‌ల నుంచి వివిధ పార్టీల వారు తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా వేసి పార్టీలోకి ప్రతాప్ రెడ్డి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు సాంబ నర్సింలు,7 వ వార్డ్ కౌన్సిలర్ కురాకుల శ్రీనివాస్, బాసాడి శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చేరిన వారిలో సంగుపల్లి నుంచి ర్యాకం నర్సింలు,ర్యాకం ముత్యాలు,ర్యాకం నరేందర్,బైరం విజయ్ బాబు,బైరం సదానందం,శివ్వోల్ల స్వామి,మన్నే సదానందం,మన్నే రంగయ్య,మన్నే గణేష్,మన్నే,బిక్షపతి, బడే రవి,కోల్కుర్ భాస్కర్,బడేఅశోక్,బైరం బాబు,బడే నర్సింగ్ తదితరులున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా,యూత్ ప్రెసిడెంట్ గడియారం స్వామి చారి, కూరకుల సాయి,కుమ్మరి పోచయ్య, మంగోల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి అందజేత



నవతెలంగాణ-మర్కుక్

సిఎం సహాయ నిధి ప్రజలకు ఎంతో ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నదని మర్కుక్ ఎంపీపీ తాండా పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన పంబాల వెంకటస్వామికి రూ.60వేల సీఎం సహాయ నిధి చెక్కును ఎ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నేతృత్వంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతుల పక్షపాతి, రైతు భాందవుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు.

నిబంధనల మేరకు ఓటర్ నమోదు చేయాలి



నవతెలంగాణ-బెజ్జంకి

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓటర్ నమోదు చేయాలని తహసిల్దార్ నల్లా వెంకట్ రెడ్డి బీఎల్ఓలకు సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని ప్ర జా పరిషత్ సమావేశ కార్యలయంలో మండలంలోని ఆయా గ్రామాల బీఎల్ ఓల కు ఓటర్ నమోదు ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వినియోగించే ఫారంలపై తహసిల్దార్ వెంకట్ రెడ్డి అవగాహన కల్పించారు. నాయిబ్ తహసిల్దార్ పార్థసారథి, ఆర్ఐ రాజయ్య,సీనియర్ అసిస్టెంట్ సుజాత,బీఎల్ఓలు హజరయ్యారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలోని కాకతీయ టెక్నో స్కూల్ లో, జిల్లా వైద్య అధికారి కాశీనాథ్, త్రీటౌన్ సిఐ భాను ప్రకాష్‌కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాఖీలు కట్టి ముందస్తుగా రాఖి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్ మాట్లాడుతూ.. బంధాలు పంచే రాఖీ బంధన్ అంటే తనకెంతో ఇష్టమన్నారు. మండల విద్యాధికారి యాద రెడ్డి, ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డిలు మాట్లాడుతూ.. అన్నాచెల్లెళ్ల, అన్నదమ్ముల ప్రేమకు, అనురాగానికి, ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. సమాజంలో ఒకరికి ఒకరు, తోడుగా నిలిచి, సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనం దరం దేశానికి రక్ష అనే నినాదంతో అక్క చెల్లెలు, అన్నదమ్ములు మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సంజు కుమార్, సంతోష్, నాయకులు నేహా, చందన ,హరీష, అంజలి తదితరు లు పాల్గొన్నారు.

గాయపడ్డ నెమలిని ఫారెస్ట్ అధికారులకు అప్పగించిన రైతులు



నవతెలంగాణ-చేర్యాల

మండలంలోని దానంపల్లి గ్రామ శివారులో బుర్ర శివకుమార్, మల్లం లక్ష్మయ్య అనే రైతుల వ్యవసాయ బావి వద్ద బుధవారం ఓ నెమలి గాయపడి కనిపించడంతో.. రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడుకు రైతులు నెమలిని అప్పగించారు. ఈ సందర్భంగా రాముడు మాట్లాడుతూ గాయపడ్డ నెమలికి ఆసుపత్రిలో చికిత్స చేయించి తమ సంరక్షణలో ఉన్నట్లు పేర్కొన్నారు.

రక్షా బంధన్ వృక్షాబంధన్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ విద్యార్థులకు రక్షాబంధన్ గురించి తెలిపారు. సోదర, సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమనుచాటి చెప్పే అత్యంత ఘనంగా జరుపుకునే పండుగ రాఖీ పండుగ అన్నారు. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లో అయినా తనకు రక్షణగా, అండగా ఉంటాడని ప్రతి సోదరీమణి తమ సోదరులకు రాఖీ కడతా రన్నారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో శుక్లపక్షంలో నీ పౌర్ణమి రోజు రాఖీ వస్తుందన్నారు. అదేవిధంగా పాఠశాలలో మొక్కలు నాటి వృక్షబంధన్ చేశారు. ఈ మొక్కలను కూడా ఎంతో ప్రేమగా చూసుకుంటామని రాఖీలను కట్టినట్టు తెలిపారు. తరువాత విద్యార్థినులు సోదర భావంతో విద్యార్థులకు రాఖీలను కట్టారు. అందరు విద్యార్థులు కలిసి నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష, మనవి ఎద్దరం కలిసి మన పాఠశాలకు, గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి రక్ష "అనే నిదానాలతో ముందుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు ప్రేమలత, భాగ్యమ్మ, వంట కార్మికులు లక్ష్మి, కళ్యాణి విద్యార్థులు ఎంతో ఆహ్లాదంగా, సంతోషంగా ఆనందంగాపాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-ములుగు

కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు గ్రామానికి చెందిన చిట్టి దశరథ్ గౌడ్(65) ములుగు తహసీల్దార్ ఆఫీస్‌కు తన ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు. ఈ క్రమంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద యూటర్న్ తీసుకుంటుండగా.. పత్తిపాక శివానంద రాజు అనే వ్యక్తి ఏపీ28డీ9845 అనే నెంబర్ గల కారులో అతివేగంగా వచ్చి దశరథ్ బైక్‌ను ఢీకొట్టింది. అతనికి బలమైన గాయాలు కావడంతో ఆర్వీఎం ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

గ్రామదేవతల దీవెనతో ప్రజలు సంతోషంగా జీవించాలి

- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు



నవతెలంగాణ-రాయపోల్

గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషంగా జీవించాలని, గ్రామ దేవతలను కోరుకోవడం జరిగిందని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు. బుదవారం రాయపోల్ మండలం రామరం గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ దేవతల ఉత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలందరూ కలిసిమెలిసి గ్రామ దేవత ఉత్సవాలు నిర్వహించుకోవడం సంతోషకరమని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సాహంగా శాంతి యుత వాతావరణంలో పండగలు నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామంలో ప్రజలందరూ పాడ పంటలతో సుఖ సంతోషాలతో జీవించాలని దేవతలను కోరకోవడం జరిగిందన్నారు. అనంతరం వడ్డేపల్లి గుర్రాల సోఫా నుండి నూతనంగా వేస్తున్న డబల్ రోడ్డును గొల్లపల్లి వరకు రోడ్డు వెయ్యాలని అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత నియమాలు పాటించి రోడ్డు వేయాలన్నారు. అలాగే అధికారుల నిర్లక్ష్యం వలన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్ లు తాహసిల్దార్ కార్యాలయంలోనే ఉన్నాయని ప్రజలు ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగిన చెక్కులు పంపిణీ చేయడం లేదని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకరాగానే వెంటనే తహసిల్దార్, జాయింట్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వెంటనే ఆడపిల్ల పెళ్లి చేయడానికి తల్లిదండ్రులకు భారం కావద్దని ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా పేద కుటుంబాలకు భరోసాను కల్పిస్తే అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదన్నారు. చెక్ బౌన్స్ అయ్యేంత వరకు చెక్కులు పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. త్వరలోనే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయ డానికి ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో వైస్ ఎంపీ రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు హనుమంతు, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు స్వామి,దళిత మోర్చా మండలాధ్యక్షులు నర్సింలు, మైనార్టీ సెల్ మండల అధ్య క్షులు షాదుల్లా, సీనియర్ నాయకులు రాజా గౌడ్, కృష్ణ, గోపాల్, రాజుగౌడ్, సుఖేందర్, షాదుల్లా, గణేష్ పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులైజేషన్ చేయాలి



నవతెలంగాణ-చేర్యాల

అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజేషన్ చేయాలని మున్సిపల్ కార్మికులు బుధవారం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నాయకపు గంగాధర్ మాట్లాడుతూ వివిధ విభాగాలలో పారిశుద్ధ్య కార్మికులు, జవాన్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సిస్టం మేనేజర్, వాటర్ సప్లై వర్కర్లు, ఎలక్ట్రిషన్ వర్కర్లు, అకౌంట్ అసిస్టెంట్, బిల్ కలెక్టర్‌గా గ్రామ పంచాయతి మొదలుకొని మున్సిపల్ కార్యాలయంలో సుమారు 18 సంవత్సరాల నుండి ఔట్సోర్సింగ్ పద్ధతిలో చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడితే తమ జీవితాలు బాగుపడతాయని ఆశతో తెలంగాణ ఉద్యమం, సకల జనుల సమ్మెలో కీలకంగా పనిచేశామని అన్నారు. కరోనా క్లిష్ట సమయంలో కూడా తమ కుటుంబ సభ్యులను విడిచిపెట్టి ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించామని, ఉద్యమ సమయంలో 'అవుట్సోర్సింగ్ ఉద్యోగి' అని మాట వినపడదని సీఎం కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. అదే మున్సిపల్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే కార్మికుల శ్రమను గుర్తించి భరోసా కల్పించేలా మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులైజేషన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చెవిటి లింగం, మంగోలు చంటి, ఆడెపు నరేందర్, సంఘం ఉపాధ్యక్షుడు ఎనమల ప్రభాకర్, కార్యదర్శి గొల్లపల్లి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బస్వగల్ల కృష్ణ,కోశాధికారి భూమిగారి దామోదర్, కార్మికులు పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రిలో 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు

- నేత్రదానం- మహాదానం:
- జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సాయి కిరణ్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా దవాఖానలో బుధవారం దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సాయి కిరణ్ సమక్షంలో కంటి వైద్యులు డాక్టర్ రాకేష్ సింగ్, డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించారు. గత శుక్రవారం నుంచి సెప్టెంబర్ 8 వరకు నేత్రదానంపై అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా దవఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సాయి కిరణ్ మాట్లాడుతూ.. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని.. చూపు ముఖ్య పాత్రను, కంటి చూపు ఆవశ్యకతను తెలియజేస్తూ అందరికీ వివరించారు. అందుకే మరణానంతరం ప్రతి ఒక్కరూ నేత్ర దానం చేసి.. తోటి వారికి చూపు ప్రసాదించాలని, దీని ద్వారా మరణాంతరం కూడా జీవించి ఉండడమే కాకుండా.. ఇతరులకు కంటిచూపు ప్రసాదించి అతని జీవితంలో వెలుగు రేఖలు నింపడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, సుమతి, వరలక్ష్మి, దవాఖాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాత్కాలిక ఉద్యోగులు, ఒప్పంద ఉద్యోగులు ఎవరూ ఉండకూడదని.. అందర్నీ శాశ్వత ఉద్యోగులుగా నియమిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఆయనపై ఉందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షకు తపస్ ఆధ్వర్యంలో బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన హామీ నెరవేర్చడంలో జాప్యం చేయడం తగదన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 15 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో వాళ్ల కుటుంబాలను నెట్టుకొస్తున్నారని, అలాంటి వారిని క్రమబద్ధీకరించాలని కోరారు. విద్యా వ్యవస్థలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ సద్వినియోగం కావడంలో, విజయవంతం చేయడంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని, అలాంటి వారికి తగిన వేతనాలు లేక, ఉద్యోగ భద్రత లేక అభద్రతాభావంతో గడుపుతున్నారన్నారు. ఆ ఉద్యోగులను క్రమ బద్ధీకరించాలని, లేనిపక్షంలో వారు నిర్వహించే ప్రతి ఆందోళనలో వారి వెంట తపస్ నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

పత్తి, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

పత్తి, మొక్కజొన్న వేసిన రైతులకు కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని.. వారందరినీ ప్రభుత్వమే ఆదుకోవాలని కేరింగ్ సిటీజేన్స్ కలెక్టివ్ జిల్లా కో ఆర్డినేటర్ అందె ప్రవీణ్ అన్నారు. మిరుదొడ్డి మండలం అందే గ్రామంలో రైతులతో కలిసి పలు విషయాలపై బుధవారం మాట్లాడారు. ఈ సంవత్సరం ఒక నెల ఆలస్యంగా పత్తి, మొక్కజొన్న వేసిన పంటల రైతులకు కండ్లముందు దుఃఖమే మిగిలిందన్నారు. ఆరు గాలం కష్టపడి అన్నం పెట్టే రైతన్నకు కన్నీళ్లు మిగిలాయని ఆవేనద వ్యక్తం చేశారు. గత నెల రోజుల నుండి వర్షాలు లేక పూత, కాత దశకు వచ్చిన మొక్కజొన్న, పత్తి, చేనులు ఎండి పోయి.. రైతన్న కన్నీళ్లు పెట్టుకుంటున్నారన్నారు. పెట్టిన పెట్టుబడికి దిగుబడి కూడా రాదన్నారు. పత్తి మొక్కజొన్న వేసిన రైతులు ఇన్సూరెన్స్ కట్టకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుబీమా మాదిరిగా.. పంట బీమా సౌకర్యాన్ని కల్పించాలన్నారు.అదేవిధంగా పత్తి పంట మొక్కజొన్న వేసిన రైతులకు ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు యాదయ్య ,రామగౌడ్, శంకరయ్య, నాగరాజు, సుమన్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

31వ వార్డ్‌లో నడుస్తూ చెత్త ఏరివేద్దాం



నవతెలంగాణ-సిద్దిపేట

మంత్రి హరీశ్‌రావుఆదేశాల మేరకు సిద్దిపేట పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో 'నడుస్తూ చెత్త ఏరివేద్దాం' కార్యక్రమాన్ని 31 వ వార్డులో నిర్వహించినట్టు మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను బయట వేయకుండా మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని సూచించారు. తడి, పొడి, హానికరమైన చెత్తగా వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించే పద్ధతిని పరిశీలించారు. ఎవరు కూడా ఆరుబయట ప్రాంతాలలో చెత్త వేయొద్దని సూచించారు. కిరాణా, హెూటల్ లలో ఎట్టి పరిస్థితుల్లో ప్లాస్టిక్ వినియోగించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సర్.. మా నీలంకు అవకాశం ఇవ్వండి

- ఇంటికో ఇన్‌చార్జిగా పని చేస్తాం
- విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తాం..
- భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం
- నీలంను కలిసి మద్దతు ప్రకటిస్తున్న సబ్బండ వర్గాలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

'ముఖ్యమంత్రి కేసీఆర్ సర్.. మా నీలం మదన్నకి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒక్క అవకాశం ఇవ్వండి.. ఇంటికో ఇంచార్జిగా ఉండి గెలిపించుకుంటాము' అంటూ ముదిరాజ్ సంఘాల నాయకులు, సబ్బండ వర్గాల ప్రజలు, నీలం కలిసి మద్దతు తెలుపుతున్నారు. కేసీఆర్ ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో బీసీ వర్గాలకు తగిన స్థానం కల్పించకపోవడం పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కీలకమైన ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక్క సీటు కేటాయించకుండా కేసీఆర్ నిర్లక్ష్యం చెయ్యడం పై బీసీ వర్గాలు గొంతెత్తుతున్నారు.ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలతో అనునిత్యం ప్రజాసేవ చేయడంతో పాటు బీఆర్ఎస్ కోసం తీవ్రంగా కష్టపడ్డ నీలం మధు ముదిరాజ్ కు టికెట్ విస్మరించడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. నిత్యం ప్రజలలో ఉండే వ్యక్తికి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడం ద్వారా ఒక పటాన్‌చెరు నియోజకవర్గమే కాకుండా ఇతర జిల్లాల పై ఆ ప్రభావం ఉంటుందని తేల్చిచెప్తున్నారు. సబ్బండ వర్గాల ప్రజల ప్రతినిధిగా నీలం మధు అసెంబ్లీకి వెళ్తే బడుగు బలహీన వర్గాల ప్రజలకు తప్పక న్యాయం జరుగుతుందని గట్టిగా నమ్ముతున్నారు. ఎన్నికల ప్రచారానికి ఇంటికొక్కరు లాగా ముందుకు వచ్చి బహుజన వాదాన్ని విరివిగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లి నీలం మధు ముదిరాజ్ ను గెలిపిస్తామని ధీమాగా ఉన్నారు. నీలం మధుకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా బీసీ వర్గాలు, సబ్బండ వర్గాల ప్రజలు రోజు కలిసి నీలం మధు ను కలిసి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి తామంతా వచ్చి వెన్నుదన్నుగా నిలబడి ఇంటి ఇంటికి ప్రచారం చేసి గెలిపిస్తాం అంటున్నారు. పార్టీల అభ్యర్థులకు గల్లీ కొక ఇన్చార్జి ఉంటే ఇంటికి ఒక ఇన్చార్జిగా ఉండి మధును గెలిపిస్తామని యువత నీలం మధు ముదిరాజ్‌కు భరోసా ఇస్తున్నారు.రాష్ట్రం నలుమూలల నుంచి సబ్బండ వర్గాల నుంచి వస్తున్న మద్దతుకు అనుగుణంగా నీలం మధు ముదిరాజ్ తన కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు తన సన్నిహితులు,అభిమానుల ద్వారా క్షేత్రస్థాయిలోని పరిస్థితులను తెలుసుకుంటున్నారు.

యోగా గురువు సతీష్‌కు జాతీయ అవార్డు



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర యోగా అధ్యయన పరిషత్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ప్రముఖ యోగశిక్షకులు తోట సతీష్‌ను 2023 సంవత్సరానికి గాను జాతీయ బెస్ట్ టెక్నికల్ అఫీషియల్ అవార్డు వరించింది. యోగాసనా భారత్ అధ్యక్షులు ఉదిత్ సేథ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయదీప్ ఆర్య బుధవారం ఈ మేరకు ఉత్తరులను విడుదల చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి సతీష్‌కు ఈ అపూర్వ అవకాశం లభించింది. తెలంగాణ రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ (టెక్నికల్)గా వ్యవహరిస్తున్న ఆయన.. గత సంవత్సరం జాతీయ క్రీడలకు, ఖేలో ఇండియా గేమ్స్, ఫెడరేషన్ గేమ్స్‌లలో టెక్నికల్ అఫీషియల్‌గా విధులను సమర్థవం తంగా నిర్వహించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందారు. బాల్యంలోనే యోగ సాధనతో రాటు తేలి, జాతీయస్థాయి యోగా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మెడల్‌తో మెరి శారు. తాను అభ్యసించిన విద్యను, పొందిన ఆరోగ్యాన్ని సమా జానికి అందించాలనే సంకల్పంతో గత రెండు దశా బ్దాల నుంచి నిరంతరంగా యోగశిక్షణా తరగతులను సిద్దిపేట కేంద్రంగా నిర్వహిస్తున్నారు. కరోనా సమయంలో ఆన్లైన్ యోగా తరగతులు నిర్వహించి అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా ఖండాలలోని వేలాది మందికి భారతీయ యోగశిక్షణను అందించారు. రిషికేష్, బెంగళూరు, హైదరాబాద్, ము ంబై తదితర ప్రాంతాల్లో ప్రత్యేక యోగా శిక్షణతో పా టు వివి ధ థెరపీలలో శిక్షణను అభ్యసించారు. పలు వ్యాధులకు ప్రత్యేక యోగా తరగతులు నిర్వహిస్తూ, వారి అనారోగ్యా లను దూరం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు.

సెప్టెంబర్ 2న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం సెప్టెంబర్ 2న జరిగే విద్యాసంస్థల బంద్‌కు అందరూ సహకరించాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ కోరారు. బుధవారం చేర్యాల మండలంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల హెచ్ఎం, ప్రిన్సిపాల్ లకు విజ్ఞాపన పత్రాలను జేఏసీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని అన్ని రాజకీయ పార్టీలు జేఏసీగా ఏర్పడి అనేక ధర్నాలు, ఆందోళనల కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికి స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ అంశాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నియోజకవర్గ నాయకులు అందె అశోక్, మంచాల చిరంజీవులు, బిజ్జ రాము, చంద శ్రీకాంత్, బ సత్యనారాయణ, భిక్షపతి, పుట్టరాజు, ఆముదాల రంజిత్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఏగుర్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



మద్దూరు : చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ సెప్టెంబర్ రెండో తేదీన తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని చేర్యాల రెవెన్యూ డివిజన్ నాయకులు ఆలేటి యాదగిరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితో చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించేవరకు ఈ ప్రాంత ప్రజలు నిద్రపోరని ఆయన అన్నారు. ప్రభుత్వం చేర్యాల ప్రాంతాన్ని వెంటనే రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 2న విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని ఆయన కోరారు అదేవిధంగా ధూల్మిట్ట మండల ంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ధూల్మిట్ట జేఏసీ నాయకులు వినతి పత్రాన్ని అందించారు. సెప్టెంబర్ రెండో తేదీన విద్యాసంస్థల బంద్ కు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మద్దూరు జెఎసి చైర్మన్ రామడుగు బాలరాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కమలాకర్ యాదవ్, మండల కన్వీనర్ సుందరగిరి భాస్కర్,జాలపల్లి జేఏసీ కన్వీనర్ మహిపాల్ గౌడ్, సభ్యులు,సాగర్, మహేష్, నవీన్, చందు రాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి రాఖీ కట్టిన ధర్మ సమాజ్ పార్టీ కమిటీ



నవతెలంగాణ-సిద్దిపేట

సోదర సోదరిమనుల బంధాన్ని తెలిపే రాఖీ పౌర్ణమి సంధర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో స్థానిక డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ధర్మ సమాజ్ పార్టీ మహిళా సభ్యులు బుధవారం రాఖి కట్టారు. జిల్లా అధ్యక్షులు రవిబాబు మహారాజ్, జిల్లా నాయకులు పరమేశ్వరి మహారాణిలు మాట్లాడుతూ.. భారతీయ మహిళా లోకానికి ఓటు హక్కు, విద్యా హక్కు, ఉద్యోగ హక్కు, మహిళా కార్మిక హక్కు, రాజకీయ హక్కు, ఆస్తి హక్కు, విడాకుల హక్కు, ఆర్థిక హక్కు, సర్వ హక్కులు, లింగ వివక్షత లేని సమానత హక్కు, ఆత్మగౌరవ హెూదాలు తన పోరాటంతో పాటు భారత రాజ్యాంగం ద్వారా అందజేశారన్నారు. అందుకే అన్న అంబేద్కర్ విగ్రహానికి మహిళలంతా రాఖీలు కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అనిత, మమత , ప్రసన్న, భవాని, జ్యోతి, స్వప్న, చంద్రకళ, రాణి, గంగోత్రి, డి.బి.రాజు, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వద్ద మురికి తొలగింపు



నవతెలంగాణ-గజ్వేల్

మండలంలోని అమ్మదిపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వద్ద నెలకొన్న మురికి గుంతను శుభ్రం చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ తెలిపారు. ఈ గుంతతో గత కొంతకాలంగా విద్యార్థులు ఇబ్బందులు గురయ్యారు. దీని పరిశీలించిన స్థానిక ప్రభాకర్ కంకర పోసి శుభ్రం చేశారు.